

## విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

16 లో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 03, జనవరి 2025 | 16 పేజీలు



# గీత..విషాద గాధ

## యేండ్లు గడుస్తున్నా... అందని ఎక్స్‌గ్రేషియా

-లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు

-కదిలిస్తే కన్నీటిగాథలే

2 లో..

భువనగిరి, ప్రభాతవార్త : కళ్ళు గీస్తే తప్ప పూట గడవని గీత కార్మికులు ఎక్స్‌గ్రేషియా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. కళ్ళు గీస్తేనే వారికి పూట గడిచేది ... తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్ళిన మనిషి తిరిగా వస్తాడో ... రాడో అన్న ఆందోళన నడుమ జీవన పోరాటం సాగిస్తున్న కన్నీటి వెతలు ఇవి... నిత్యం అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవన పోరాటం సాగిస్తున్న గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడి మృత్యుఒడిలోకి వెళ్ళిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడి అనాథలుగా మారిన బాధిత కుటుంబాలను అక్కున చేర్చుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ పరిహారం ఇవ్వడానికి చేతులు రావడం లేదు. గత రెండేండ్లుగా అనేక మంది యాదాద్రి భువనగిరి జిల్లాలో తాటి చెట్ల నుంచి పడి చనిపోయిన వ్యక్తుల కుటుంబాలు కొన్ని ఉంటే శాశ్వత దివ్యాంగులుగా మారి మృత్యువుతో పోరాడుతున్న కార్మికుల వెతలు అన్ని ... ఇన్ని కుటుంబాలు బాధిత కుటుంబాలను కదిలిస్తే కన్నీళ్ళే వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా మార్చి 8,2023 నుంచి ఏప్రిల్ 14,2024 మధ్యకాలంలో 13 మంది గీతకార్మికులు తాటి చెట్టు నుంచి పడి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మృతిచెందిన కుటుంబాలపై ఆధారపడి జీవన పోరాటం సాగిస్తున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా నిధులు సైతం యేండ్లు గడిచిపోతున్నా వారి దరికి చేరిన దాఖలాలు కనిపించడం లేదు. ఇదిలా ఉండగా ... డిశంబర్ 15,2022 నుంచి అక్టోబర్ 29, 2024 మధ్యకాలంలో సుమారుగా 67 మంది దివ్యాంగులుగా మారారు. అందులో 40 మంది శాశ్వత

# ఉపాధి హామీ పథకంలో జల సంరక్షణ పనులకు.. ప్రాధాన్యత

## వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ కుంటలు

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతో ఎంతోమంది పేద కూలీలకు ఉపాధి కలుగుతుంది. 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల్లో ప్రతి సంవత్సరం నూతన పనులు చేపడుతుండడంతో గ్రామాల్లో ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరించబడుతున్నాయి. పథకము సత్ఫలితాలను సాధిస్తుండడంతో కొత్త పనులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలలో ఉపాధి పథకం కింద పనులు ప్రారంభమవుతాయి. వేసవి కాలం మొత్తం పనులు ముమ్మరంగా కొనసాగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ఉపాధి పనులు నిలిపివేస్తారు. ఈ క్రమంలో గ్రామాల్లో వివిధ రకాల పనులు కూలీలతో చేయిస్తుండడంతో పరిష్కారం అవుతున్నాయి.



భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా చర్యలు ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు

2 లో..

# 24వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

8వ పేజీలో...



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




8వ పేజీలో...

# ఉపాధి పథకంలో.. జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

పనులు ప్రారంభించే ముందు గ్రామసభలు నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నత అధికారులకు అనుమతి నిమిత్తం ప్రతిపాదనలు పంపి ఆ తర్వాత పనులు మంజూరు కాగానే ఒక్కటొక్కటిగా గ్రామాల్లో చేపట్టడం సర్వసాధారణం. జాబ్ కార్డు కలిగిన కూలీలంతా ఈ పనుల్లో భాగస్వామ్యమై ప్రభుత్వము నిర్ణయించిన నిబంధనల ప్రకారం వేతనాలను పొందుతున్నారు. ప్రతి సంవత్సరం కొత్త పనులు చేపడుతున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొత్త పనులు చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. జల సంరక్షణ పథకంలో భాగంగా గ్రామాల్లోని కూలీలతో పలు పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 202526 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు కూడా పూర్తి చేశారు. గ్రామ సభల్లో చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరుకు అధికారులకు పంపారు. ఈ నేపథ్యంలో భూగర్భ జల సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్గొండ జిల్లాలో 868, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 5,77,129 మంది కూలీలు, నల్గొండ జిల్లాలో 7,59,129 మంది కూలీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,57,834 మంది కూలీలు ఉన్నారు. జాబ్ కార్డులు కూడా అందజేశారు. నీటిని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వేసవిలో భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. దీంతో తాగు సాగునీటి సమస్య ఏర్పడుతుంది. బోర్లు, బావుల్లో కూడా నీటిమట్టం అడుగంటడంతో తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్య నుండి ప్రజలను గట్టెక్కించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం జల సంరక్షణ పథకాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలు చేసేందుకు నిర్ణయించి మార్గదర్శకాలను సైతం జారీ చేసింది. ఇప్పటికే గ్రామాలు, పట్టణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తున్నారు. నీరు రోడ్లపై వృధాగా ప్రవహించకుండా ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా వర్షపు నీరు ఇంకుడు గుంతల్లో ఇంకిపోవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ క్షేత్రాల్లో కూడా నీటి నిల్వ కుంటలు నిర్మించేందుకు జల సంరక్షణ పథకం కింద అమలు చేయనున్నారు. ఈ సంవత్సరం నీటి నిల్వ కుంటలు చేపట్టనున్నారు. ఈ మేరకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అంతేకాకుండా చేతిపంపుల వద్ద గృహాల్లో వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం చేసేందుకు నిర్ణయించారు. ఖాళీ స్థలాల్లో చిన్నచిన్న కందకాల నిర్మాణము చేపట్టనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో చిన్న కుంటలు నిర్మించనున్నారు. ఈ పనుల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఉపాధి పథకం కింద చేపట్టే ఈ పనులు భావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రయోజనం కలగాలని ఉద్దేశంతో ఈ ఏడాది కొత్త పనులకు శ్రీకారం చుట్టింది. వర్షపు నీటిని వృధా కానివ్వకుండా నిల్వ చేసేందుకు చేస్తున్న కృషిలో భాగంగానే కొత్త పనులు ప్రారంభిస్తున్నారు. జల సంరక్షణ పథకంలో భాగంగా తెలంగాణ సంబరాల సందర్భంగా పనులను అధికారులు కేటాయించారు. ఒక్కొక్క మండలానికి ఐదు ఫారం ఫండ్స్, ఒక్కొక్క మండలానికి రెండు చొప్పున బోర్వెల్ రీఛార్జి స్ట్రక్చర్స్, మండలానికి ఒక చెక్ డ్యాం, మండలానికి రెండు చొప్పున రాకు పిల్ డ్యాములు, మండలానికి ఒకటి చొప్పున ఓపెన్ వెల్ కేటాయించారు. వీటిని నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. కేటాయించిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు, ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు , ఉపాధి పథక సిబ్బంది సమావేశాలు నిర్వహిస్తూ ఈజీఎస్ పనులు సత్వరమే చేపట్టి పూర్తిగా వించాలని సూచిస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పారదర్శకత ఉండాలని సూచిస్తున్నారు.

క్షేత్రస్థాయిలో కూడా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులు చేపడుతుండడంతో గ్రామాలకు మహర్దశ కలగడంతో పాటు ఎంతోమంది కూలీలకు ఉపాధి కలుగుతుంది.

# వరాహావతారంలో వరాలిచ్చిన రామయ్య

**-తన్మయత్వంతో పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు నరసింహావతారంలో స్వామి వారి దర్శనం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని మూడవ అవతారమైన వరాహావతారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనమిచ్చి వరాలిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు కూర్మావతార విశిష్టతను వివరించారు. ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుంచి విముక్తులవుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-తన్మయత్వంతో పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. గురువారం స్వామి వారి దేవస్థానం ఆవరణం నుంచి మిథిలాస్టేడియంకు వస్తున్న తరుణంలో స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన శ్రీకృష్ణ ప్రేమ కోలాట భజన మండలి బృందం ప్రదర్శించిన కోలాట నృత్యం ఆకట్టుకుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన కాకర్ల హనుమంతరావుచే శ్రీసీతారామ కళ్యాణం –హరికథను మిథిలాస్టేడియంలో ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు విశాఖపట్నంకు చెందిన జయంతి నాగవల్లిక, శ్రీశారద నర్తన నిలయం తరుపున కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించింది. 5.30 గంటల నుంచి 6 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన జ్యోత్స్న విక్కిరాల కూచిపూడి నృత్యం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు వరంగల్‌కు చెందిన పీ.విజయలక్ష్మి భక్తి సంగీతం, 6.30 నుంచి 7 గంటల వరకు భద్రాచలంకు చెందిన నాట్య భారతి అకాడమీ తరుపున బీ.లేఖశ్రీ కూచిపూడి నృత్యప్రదర్శన,7 గంటల నుంచి 7.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన గాయక అకాడమీ తరుపున డీ.భీమసేనరావుచే భక్తి సంగీతం, 7.30 నుంచి 8 గంటల వరకు కరీంనగర్‌కు చెందిన బీ.స్వప్నలత, జ్యోష్విక నాట్యకళాక్షేత్రం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు చెన్నైకు చెందిన మణిపావనిచే భక్తి సంగీతం, 8.30 నుంచి 9 గంటల వరకు భద్రాచలంకు చెందిన సీహెచ్.కొండలరావు, అభినయ కూచిపూడి నాట్యాలయం తరుపున కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 9 గంటల నుంచి 11 గంటల వరకు వినాయక నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస కళ్యాణం - నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.

**-నేడు నరసింహావతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శుక్రవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారం నడివి స్వల్పకాలికమైన ... భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుంచి విముక్తి పొందుతారని వేదపండితుల ఉవాఛ.

# గీత... విషాద గాధ

(మొదటి పేజీ తరువాయి..)

దివ్యాంగులుగా మారి ఇంటికే పరిమితం అయ్యారు. కుటుంబాలను పోషించే పెద్ద దిక్కునే కోల్పోయి కొన్ని కుటుంబాలు రోడ్డున పడితే శాశ్వత దివ్యాంగులుగా మారి జీవత్సవంల మంచాలకే పరిమితం అయిన మరికొంతమంది కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిన ఎక్స్‌గ్రేషియా నిధులను అందివ్వడానికి అటు పాలకుల నుంచి, ఇటు అధికార యంత్రాంగం నుంచి చేతులు రాకపోతుండడంతో నిత్యం బాధిత కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా రూ.2,67లక్షల నిధులు 80 మంది బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా నిధుల కింద అందాల్సి ఉంది. ఇందులో ప్రాణాలు కోల్పోయిన 13 మంది గీత కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున రూ.65లక్షల శాశ్వతంగా దివ్యాంగులుగా మారి ఇంటికే పరిమితమైన 40 మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున రూ.2కోట్లు, తాత్కాలిక ప్రమాదానికి గురై వైద్యసేవలు పొందిన మరో 13 మంది గీతకార్మికులకు రూ.10వేల చొప్పున సుమారుగా రూ.2.70లక్షలు ఎక్స్‌గ్రేషియా కింద అందాల్సి ఉంది. యేండ్లు గడిచిపోయి ఎక్స్‌గ్రేషియా నిధుల కోసం ఎదురైన అధికారికల్లా మొర పెట్టుకున్నా కణికరం చూపే నాధుడే కరువయ్యారని, నిండు ప్రాణాలను కోల్పోయి రోడ్డున పడ్డ గీత కార్మికుల కుటుంబాలు గొళ్ళు మంటున్నాయి. ప్రభుత్వం ఒకవైపు గీత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటనలు వెల్లువడుతున్నా ... క్షేత్రస్థాయిలో మాత్రం రెండేండ్లుగా ప్రమాదవశాత్తు తాటిచెట్ల నుంచి జారి పడి మృత్యువు ఒడిలోకి వెళ్లిన కార్మికుల దరికి పరిహారం డబ్బులు సైతం అందివ్వకపోతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుటుంబ యజమానికి కోల్పోయి పుట్టెడు దుఃఖంలో నలిగిపోతున్న గీత కార్మికులకు హక్కున చేర్చుకోవడానికి సంబంధిత అధికారులు ఏ మేరకు ఆపన్నహస్తం అందిస్తారో వేచి చూడాల్సిందే.

# విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 2**

గురువారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, వారికి నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్తినిలతో ముఖాముఖి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని చెప్పారు. కేజీబీవీ పాఠశాలతో పాటు, పరిసరాలను, వంటగది అన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా భోజనం నాణ్యతగా ఉండాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని, భోజనం నాణ్యతగా ఉండాలని, విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలని ఆమె సూచించారు. కాగా ఈ కేజీబీవీలో సుమారు 230 మంది విద్యార్థినులు ఉండగా, తరగతి గదుల కొరత ఉందని,గతంలో పాఠశాల సందర్శన సందర్భంగా గమనించిన జిల్లా కలెక్టర్ పై భాగంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పడమే కాకుండా, అదనపు తరగతి గదులను మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే ఆదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ పద్మ ,ఎంపీఓ సుమలత, ఎంఈఓ పద్మ తదితరులు ఉన్నారు

# విధి నిర్వహణలో సేవలు శ్లాఘనీయం

**క్రైమ్ ఖమ్మం జనవరి 2 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన సేవలు స్లాగనీయమని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు బి వెంకన్నను పూలమాలలు శాలవుతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో బాధ్యతయుతమైన పనితీరుకు నిదర్శనం అన్నారు బావి జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుతూ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఆర్మీ రిజర్డు ఏసిపి సుశీల్ సింగ్ హోంగార్డు ఆర్ఐ సురేష్ ఖమ్మం జిల్లా హోంగార్డు ఆఫీసర్ సంక్షేమ సంఘం ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం అభినందనీయం: కర్నాటి లింగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:

యువకులు రక్తదానం చేయడం అభినందనీయమని పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి అన్నారు. గురువారం హాలియాలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో తులసి హాస్పటల్ ఆధ్వర్యంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సమాజంలో రక్తదానం ఆవశ్యకత చాలా ఉందని యువ కులంతా స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి నిత్యం ముందు ఉండాలని సూచించారు. రక్తదానంతో ఆపదలో ఉన్న మరో ప్రాణాన్ని కాపాడగలిగిన వారమవుతామన్నారు. కార్యకర్తలు యువకులు ఉత్సాహంగా శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, కట్టెబోయిన అనిల్ కుమార్,మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మజహార్ మొయినిద్దీన్,



త్రిపురారం బ్లాక్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, నేర్సటి వెంకట్ రెడ్డి, పాదిలి కృష్ణ, అల్లంపల్లి జానయ్య, కోట నాగిరెడ్డి, పగడాల నాగరాజ్ యాదవ్, ప్రసాద్ నాయక్, రావుల రాంబాబు, అప్పారెడ్డి, కొంగరి రమణయ్య, అజ్జు, సాయికుమార్, డాక్టర్లు మాలే సంతోష్ రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, రమావత్ నరేష్ నాయక్, రమావత్ లాలునాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మల దాకాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:



అనుముల మండలం యాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి నిమ్మల దాకాల్ రెడ్డి దశదిన కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాకాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, కామిరెడ్డి ఎల్లారెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, కాంట్రాక్టర్ గడ్డంపల్లి రాజేందర్ రెడ్డి, కామసాని సాంబ శివారెడ్డి, శాగం వెంకటరెడ్డి, శాగం కోటిరెడ్డి, రావుల భిక్షం యాదవ్, కత్తి లింగారెడ్డి, శాగం నాగిరెడ్డి, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, షేక్ ముస్తాఫ, రాంబాబు, గిరి, వంగాల భాస్కర్ రెడ్డి, నితిన్, బ్రహ్మ చారి,గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల పంపిణీ కొరకు కంప చెట్లను తొలగింపు

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జనవరి 02:

మండల పరిధిలోని చిల్కాపురం గ్రామం లో పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్ర శేఖర్ యాదవ్ పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసిన భూమిలో గత పది సంవత్సరాలుగా కంపచెట్లు పెరిగి పోగా గత నెల శాసన సభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి పరిశీలించి స్థలాల పంపిణీ కొరకు శుభ్రపరచాలని ఆదేశించారు అయన ఆదేశానుసారం హాలియ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్ర శేఖర్ యాదవ్ సొంత ఖర్చులతో చెట్లు తొలగించే కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలన లో పేదలు గూడు లేక చాలా ఇబ్బందులు పడ్డారు అలాంటి వారికి నియోజక వర్గ వ్యాప్తంగా గతంలో జానారెడ్డి మంత్రిగా ఉన్నపుడు కొనుగోలు



చేసిన భూములు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని దశాబ్దాలుగా పంపిణీ కి నోచుకోని స్థలాలను లను పేదలకు పట్టాల కొరకు చొరవ తీసుకొని పేదల పక్షాన నిలిచారు వారికి ఈ ప్రాంత ప్రజల పట్ల అభివృద్ధి పట్ల ఉన్న చిత్త శుద్ధి నిదర్శనం అని కొనియాడారుఈ కార్యక్రమం లో రాజవరం మాజీ ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీను, భిక్షాలు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

### సత్య సాయి సేవ సంస్థల మోటివేటర్ శ్రీ లిఖి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 2 2025విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సత్యసాయి సేవా సంస్థల నల్లగొండ జిల్లా కెరియర్ గైడెన్స్ ప్రోగ్రామ్ మోటివేటర్ శ్రీ నికిత విద్యార్థులను ఉద్దేశించి కోరారు. గురువారం నాడు నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులను ఉద్దేశించి 10వ తరగతి అనంతరం జీవితంలో స్థిరపడడానికి ఏ కోర్సులు తీసుకోవలో, అనే తదితర అంశాలపైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల నల్లగొండ జిల్లా సేవాదళ్ ఇన్చార్జి దాసి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తో పాటు పాఠశాల సిబ్బంది, పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్ వద్ద పిచ్చి మొక్కలను తొలగింపు



నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 2 నందికొండ మున్సిపాలిటీలో 12వ వార్డులో అధ్వానంగా ఉన్న రోడ్లను 12వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,వార్డు కౌన్సిలర్ కర్ణ అనుష రెడ్డి,కాంగ్రెస్ నాయకులు శరత్ రెడ్డి శుభ్రం చేసే కార్యక్రమాన్ని గురువారము ప్రారంభించారు,ఈ సందర్భంగా కర్ణ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ 12వ వార్డులో బస్టాండ్ నుండి పాలిటెక్నిక్ కాలేజీకి వెళ్లే దారిలో పిచ్చి మొక్కలు మొలచి రోడ్డు మొత్తం నడవడానికి ఇబ్బందిగా ఉందని విద్యార్థులు బ్రహ్మానందరెడ్డి కి తెలియపరచడంతో వెంటనే స్పందించి పొక్లిన్ ఏర్పాటుచేసి దారిని క్లీన్ చేయించారు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద కంప చెట్లు మొలసి చెత్త కుప్పల తయారు కావడంతో ట్రాన్స్ఫరం దగ్గరికి వెళ్లాలంటే విద్యుత్ సిబ్బందికి తీవ్ర ఇబ్బందిగా ఉండేది అక్కడ కూడా జెసిపి సాయంతో శుభ్రం చేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు మధు,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఐదుగురు పై కేసు నమోదు

మునగాల జనవరి 2 ప్రభాతవార్త

ఐదుగురు పై కేసు నమోదు అయినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మునగాల మండల కేంద్రంలో గత నెల 31వ తేదీన రాత్రి గ్రామంలో వీధిలో ముగ్గులు చేరపడంతో పాటు ఇంట్లో విద్యుత్ దీపాలు నాశనం చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు నమోదు అయిన వారిలో తురక. మధు, పాల్వాయి .విద్యాసాగర్, మానుపాటి. గోపి, మందుల. దినేష్, షేక్ .సాదిక్ లపై కేసు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అతిపెద్ద వయస్కురాలు సోవమ్మ కన్నుమూత

### 110 ఏళ్ల వయసులో కన్నుమూత

దేవరకొండ, జనవరి 02, ప్రభాతవార్త:



ప్రస్తుతం జీవించి ఉన్న వారిలో అతిపెద్ద వయసున్న వృద్ధురాలు 110 ఏళ్ల నోముల సోవమ్మ గురువారం కన్ను మూసింది. మండలంలోని కాచారం గ్రామానికి చెందిన సోవమ్మ అక్కడే తమ కుటుంబ సభ్యుల వద్ద నివాసం ఉంటున్నారు. వృద్ధాప్య భారం వల్ల ఆమె మరణించారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ప్రస్తుతం కుటుంబ సభ్యులు 110 ఏళ్ల పైగా ఆమె వయసు ఉన్నట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం నుండి తీవ్ర అనారోగ్య సమస్యలతో మరణించారు. సోవమ్మ తన జీవితకాలంలో కొడుకులు, మనవలు, ముని మనవలు, ముని ముని మనవలు కుటుంబ తరాలను చూశారు. ఆమె కళ్ళముందు ఇద్దరు కొడుకులు వృద్ధాప్యం, అనారోగ్యంతో గత కొన్ని ఏళ్ల క్రితం మరణించారు. సోవమ్మ బ్రతికినంత కాలం మంచి పేరుతో పాటు సహాయ సహకారాలు అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. సోవమ్మ సాధారణంగా, సౌమ్యంగా ఉండేవారు. ఆమెకు 10 మంది సంతానం కాగా ప్రస్తుతం 80 మంది మనవలు, 15 మంది ముని మనవలు, 10 మంది ముని ముని మనవలు, మనవరాలతో కలుపుకొని మొత్తం 250 మంది కుటుంబ సభ్యులు ఉండటం విశేషం. ఏది ఏమైనా ఆమె కాచారం గ్రామం తో పాటు జిల్లాలో ఎక్కువ ఏళ్లు జీవించారని గిన్నిస్ వరల్డ్ రికార్డు లో నమోదు చేసి ఉండాల్సింది. అయితే వాస్తవానికి ఆమె వయసుని గుర్తించి అందరూ అనుకుంటున్నారు. అత్యధిక కాలం జీవించిన సోవమ్మ కన్నుమూయడం బాధాకరమని కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు తెలిపారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## యువత రక్తదానం చేయడం అభినందనీయం

### – మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి

పెద్దవూర, జనవరి 2 ప్రభాతవార్త:



రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల శ్రీకాంత్ నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హాలియాలో త్వరలో ప్రారంభమయ్యే ఆసుపత్రి తులసీ ఆధ్వర్యంలో బ్లడ్ డోనేషన్ చేయడం జరిగింది. యువత రక్తదానం చేయడం అభినందనీయమని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ, కుందూరు వెంకట్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్, నిడమనూర్ మాజీ జడ్పీటీసీ మట్ట రాజేశ్వరి, నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల పగడాల నాగరాజు, హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంజనేయులు, ఐతగోని సతీష్ గౌడ్, పెద్దవూర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయికుమార్ యాదవ్, రమావత్ నరేష్ నాయక్, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు. తులసీ హాస్పిటల్ చైర్మన్ మాలే సంతోష్ రెడ్డి బ్లడ్ ఇచ్చిన అనంతరం పండ్ల జ్యూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్లు

**నడిగూడెం, జనవరి 2, ప్రభాతవార్త**

ప్రభుత్వము యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించి రాయితీపై రైతులకు తిరిగి వ్యవసాయ పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఏ ఏ పరికరాలు అవసరము అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వము కొంతకాలం పాటు యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసి ఆ తర్వాత చేతులెత్తేసింది. దీంతో మధ్యలోనే యంత్ర పరికరాలు రాయితీపై ఇవ్వడం నిలిపివేశారు. ఈ క్రమంలో రైతుల్లో ఆశలు చిగురించాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతము గ్రామాల్లో ఎక్కువ శాతం మంది ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించే కార్యక్రమంలో భాగంగా రాయితీపై పవర్ పిల్లర్లు, హార్వెస్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, మామిడికాయలు తెంపే పరికరం, గడ్డి కత్తిరింపు, మొక్కజొన్న తొలిచే యంత్రాలు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. రైతులకు ఈ పరికరాల వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. ముందుగా సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడంతో పాటు ధరలు నిర్ణయించడం, సబ్సిడీ ఇవ్వాలి చర్చించనున్నారు. రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి అర్హులకు రాయితీపై యంత్ర పరికరాలు అందజేయనున్నారు. ప్రభుత్వము సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేస్తే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.




# దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, జనవరి 2, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పశువుల కొట్టాలు, చేపల చెరువులు, కోళ్ల ఫారం, భూములు చదును చేయు పనులు, పొలాలకు వెళ్లే రోడ్డు పనులు చేసే సన్న చిన్న కారు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ పథక క్షేత్ర సహాయకులకు దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వివరాలకు పంచాయతీ కార్యదర్శులను, ఉపాధి సిబ్బంది ని సంప్రదించాలన్నారు.

# దేవాలయానికి

# రూ .లక్ష రూపాయలు విరాళం

**మునగాల జనవరి 2 ప్రభాతవార్త**



మునగాల మండల కేంద్రంలో రామలింగేశ్వర దేవాలయానికి మునగాల గ్రామ మాజీ సర్పంచ్ దివంగత దేవరం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె అల్లుడు గజ్జెల అనూష సంతోష్ రెడ్డి స్వామి వారి ఊరేగింపుకు రథం చేపించుటకు లక్ష రూపాయలు అందించారు. ఈ సందర్భంగా దేవ స్థానం అధ్యక్షులు తూముల .వీరస్వామి మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం అన్నారు . ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి గంధం. అంజయ్య కుటుంబ సభ్యులు దేవరం. ఆండాలమ్మ ,పద్మ రామిరెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌లో పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

..కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నాంపల్లి తహసీల్దార్ కార్యాయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**నాంపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్లగొండ జిల్లా నాంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను పరిశీలించారు.టిఎం-33 మాడ్యుల్‌లో ఉన్న పార్టీషన్, సక్సేషన్ తదితర భూములకు సంబందించిన అన్ని కేసులను వేగవంతం చేసి పరిష్కరించే వాటికి ఆర్ఐ,సర్వేయర్లు ధరఖాస్తుదారునితోపాటు క్షేత్ర స్థాయికి వెళ్లి జియో కోఆర్డినేట్స్‌తో సహా వివరాలను సమర్పించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే నాణ్యతగా ఉండేలా చూడాలని ఎంపిడివోను ఆదేశించారు.ఈ సందర్భంగా భూమి సమస్యల పరిష్కారానికై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన టిపి గౌరవరం రైతులు ఎల్లూరు నారాయణరెడ్డి,ఎల్లురి వెంకట్ రెడ్డిలతో మాట్లాడారు.వారికి సంబందించిన భూ సమస్యల ధరఖాస్తులను స్వీకరించారు. అంతేకాకుండా ధరఖాస్తుల పరిష్కారానికి ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారం సూచించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి తహసీల్దార్ జి.దేవసింగ్,ఎంపిడివో స్వర్ణకుమారి, సిబ్బంది,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

...ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

....మౌలిక వసతుల సదుపాయాలకు కృషి చేస్తాం

**మునుగోడు,జనవరి2,ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు ,తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు.గురువారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలను సందర్శించి తరగతి గదులను,వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 200 శాతం,మెస్ చార్జీలు 40 శాతం పెంచిన తమ ప్రభుత్వానిదేనని అన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో గురుకులాలలో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని, ఇందుకు అవసరమైన ప్రభుత్వానికి తన సూచనలు తెలియజేస్తానని,అదనపు తరగతి గదుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతోనే తోటి విద్యార్థులకు భోజనం పంపిణి చేయించాలన్నారు. ఇకనుండి ప్రతి ప్రభుత్వ గురుకులాలను 15 రోజులకు ఒకసారి ఐఏఎస్ స్థాయి ఉన్నతాధికారులు సందర్శిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీలు ,తదితరులు ఉన్నారు.

# సాయినాధుడిని దర్శించుకున్న ఎఎస్పీ మౌనిక

...ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు



**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి మానసిక ప్రశాంతత పొందాలని దేవరకొండ సబ్ డివిజన్ ఏఎస్పీ మౌనిక అన్నారు.గురువారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని ఆమె దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎఎస్పీ మౌనిక మాట్లాడుతూ రెండో షిర్డీగా పిలవబడుతున్న చింతపల్లి శ్రీ సాయినాథుడి ఆలయాన్ని రెండు తెలుగు రాష్ట్రా ప్రజలు దర్శించుకోవడం ఎంతో సంతోష కరమై విషయమని అన్నారు.తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆమె సాయిబాబాను కోరుకున్నట్లు తెలిపారు.మానవ సమాజం మనుగడలో అనునిత్యం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న మనిషి ప్రశాంతంగా లేకపోవడానికి కారణం ఆధ్యాత్మిక చింతన లేకపోవడమేనని,ఇలాంటి దేవాలయాలను దర్శించుకున్నట్లయితే ఎంతో మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. నల్లగొండ జిల్లాలోని ఆహ్లాదకరమైన మన చింతపల్లి మండల కేంద్రంలో సాక్షాత్తు శ్రీ షిరిడి సాయిబాబానే ఇక్కడ కొలువై ఉన్నట్లు ప్రతి ఒక్కరికీ అనిపిస్తుందని అన్నారు.ఎన్నో కష్ట నష్టాలు ఎదురైనప్పటికీ ఈ దైవ సన్నిధిలో ఒక గంటసేపు సేదతీరినట్లయితే ప్రతి మనిషికి మనశ్శాంతి కలుగుతుందని అన్నారు.ఈ ఆధ్మాత్మిక కార్యక్రమంలో సిఐ నవీన్‌కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య,ఆలయ కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి,కొమిరెడ్డి వెంకటయ్య, వూరె కృష్ణయ్య,తడకమళ్ల శ్రీను, అయ్యప్ప గురుస్వామి,గోవింద్ గిరి,తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన తాసిల్దార్


**మునగాల జనవరి 2 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు మునగాల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూమాత పై రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరపరాజు. రామ రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం, జనవరి 2, ప్రభాతవార్త**



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం కు అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి గాను దాత ముందుకొచ్చి గురువారం విరాళం ప్రకటించారు. నడిగూడెం కు చెందిన బొమ్మన బోయిన పద్మ కుమారుడు చందు రూ.10, 116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, వెంకన్న తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

# ఘన సన్మానం



**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఏపూరి తిరుపతమ్మ సుధీర్ నీ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పందిటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ కష్టానికి మంచి ప్రతిఫలం దక్కిందని అన్నారు.మంచి కమిట్మెంట్ ఉన్న వ్యక్తి అని ఆయన అన్నారు . అంచలంచలుగా ఎదగాలని కోరారు.రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గంటేపంగు నాగార్జున, అశోక్ రాహుల్ , నవీన్ కుమార్, నమ్రుత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీకి వెళ్లమని తండ్రి మందలింపుతో విద్యార్థి ఆత్మహత్య

మర్రిగూడ,జనవరి2,(ప్రభాతవార్త):



కాలేజీకి వెళ్లమని తన తండ్రి మందలించగా, మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం...శివన్నగూడెం గ్రామానికి చెందిన సుంకరి గణేష్(16) గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గురుకుల విద్యాకేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గ్రామంలో ఇంటి వద్ద ఉన్న గణేష్‌ను గురువారం ఉదయం కాలేజీకి వెళ్లమని తండ్రి ఇంద్రయ్య మందలించగా, పొలంవద్ద ఉన్న పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి కేసు నమోదు చేసుకుని ,పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసిన తహశీల్దార్

కట్టంగూర్, జనవరి 2, (ప్రభాతవార్త



కట్టంగూరు మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ గురువారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొకేను ఎమ్మెల్యే కు అందచేశారు.

## ఎంపీ రఘువీర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, (ప్రభాతవార్త, జనవరి 2:



నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ ను కాంగ్రెస్ సీనియర్ రాష్ట్రనాయకులు ప్రసాద్, తిరుమలగిరి సాగర్ తాజా మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్ లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరామర్శించిన ఎమ్మెల్సీ

హాలియా, (ప్రభాతవార్త, జనవరి 2:

అనుముల మండలం, యాచారం గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్నాడని గురువారం వారి నివాసంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పరామర్శించారు. సందర్భంగా ఇరిగి పెద్దులు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీతో పాటు బి.ఆర్.యస్ నాయకులు బాణావత్ బాబురావు నాయక్, కొనోళ్ళ శివయ్య తదితరులు ఉన్నారు.



## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కట్టంగూర్ యస్.ఐ. యం.రవీందర్

**కట్టంగూర్, జనవరి 2, ప్రభాతవార్త** జాతీయ రహదారిపై, గ్రామాల్లో చోరీలు జరగకుండా ఉండేందుకు ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ యం.రవీందర్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన మండల కేంద్రంతో పాటు ఐటిపాముల గ్రామాల్లో ప్రజలకు దొంగతనాలపై ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అదే విధంగా యువత చెడు అలవాట్లకు, బెట్టింగులకు బానిసలు కాకుండా విద్యా, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లోని యువకులు మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శవంతమైన సమాజానికి పునాదులు



వేయాలని సూచించారు. ఫోన్ వినియోగదారులు తమకు తెలియని యాప్ లోని డౌన్లోడ్ చేసుకోవద్దని, అనవసరంగా ఎవరికి కూడా ఓటీపీ పాస్వర్డు లను చెప్పవద్దని ప్రజలకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై రవీందర్ తోపాటు పోలీస్ సిబ్బంది బందారు సతీష్ గౌడ్, ఏ.శంకర్, బి.నవీన్, మహమ్మద్ జావిద్, స్థానికులు దాసరి యాదగిరి, ఐతగోని మల్లేష్ గౌడ్, జిల్లా యాదయ్య, ఎల్.ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీకి అనుమతించాలని కలెక్టర్ కు వినతి

హాలియా, (ప్రభాతవార్త, జనవరి 2:



2024 25 ఖరీఫ్ సీజన్ గాను మిల్లర్లు దిగుమతి చేసుకున్న ధాన్యానికి బియ్యం డెలివరీ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతిప్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ కు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు గురువారం కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 2023 24 సంవత్సరంలో జిల్లా మిల్లర్లంతా ఖరీఫ్ సీజన్ కు 100 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తి చేశామని, రబీ సీజన్లో కూడా 86 శాతం డెలివరీ పూర్తి చేశామని కొంతమంది మిల్లర్లు 100 శాతం పూర్తి చేసి ఖాళీగా ఉన్నారని కావున 2024 25 వానకాలం సీజన్ కు సంబంధించి ప్రభుత్వం అప్పగించిన ధాన్యాన్ని మర ఆడించి సిఎంఆర్ చేయడానికి మిల్లరు సిద్ధంగా ఉన్నారని అనుమతించాలని వినతిలో కోరారు. అనంతరం జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వినతి సమర్పించిన వారిలో నల్లగొండ జిల్లా మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, అధ్యక్షులు కర్నాటి నారాయణ, జనరల్ సెక్రెటరీ రేపాల భద్రాద్రి రాములు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూలకంటి ఇంద్రారెడ్డి, దేవరకొండ తాలూకా అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## చేపూరి చిన్నయ్య మృతి బాధాకరం ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి, జనవరి 2 (ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గ్రామీణ సుశ్రుత వైద్యులు చేపూరి చెన్నయ్య ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్వర్గీయ చేపూరి చెన్నయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేపూరి చెన్నయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారివెంట నాయిని మాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం ఏ కైసర్ ఖాన్, మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్



రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాద్గుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, మంగ్యా నాయక్, డాక్టర్ యేకుల రాజారావు, బొడిగె రమేష్ గౌడ్, రవి నాయక్, యేకుల సురేష్ పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జానా పరామర్శ

హాలియా, (ప్రభాకర్, జనవరి 2:



అనుముల మండలం మదారి గూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదేవరెడ్డి మృతి చెందడంతో గురువారం హాలియాలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నాయకులు బెదుదురు వెంకటరెడ్డి, మల్లారెడ్డి, పోషం శ్రీనివాస్ గౌడ్ , కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,డైరీని నాంపల్లి సబ్ ట్రెజరీ అధికారి ఐడి ప్రసన్నకుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ అధ్యయనం,అధ్యాపనం, సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వ బడుల అభివృద్ధికి పాటుపడుతూ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సంఘం టిఎస్ యుటిఎఫ్ అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి,కోట్ల యాదగిరి,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ,ముసుగు ఆనంద్‌బాబు, ఉపాధ్యక్షులు వెంకటేశం, స్వర్ణకుమారి, కోశాధికారి స్వామి,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ మోహన్, సీనియర్ కార్యకర్తలు దేవకుమార్, శ్రీరాములు, నరసింహ, హనుమంతు, కిషన్‌లాల్, సులేమాన్, ఏడుకొండలు, కృష్ణ, ఉషారాణి, శ్రీలత, సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం,మౌలిక సదుపాయాలు అందిస్తాం

విద్యార్థులు బాగా చదువుకోవాలి

ప్రతి రెండు సంవత్సరాలకు వంటపాత్రలను మార్చాలి

అన్ని గురుకులాల్లో టీచింగ్ స్టాఫ్,హాస్టల్ స్టాఫ్ వేరువేరుగా ఉండాలి

...గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి





**చండూరు రూరల్,జనవరి2,ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం,మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అందిస్తుందని,విద్యార్థులకు కావల్సిన అన్ని సౌకర్యాలను కలిస్తామని ,విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకొని బాగా చదువుకోవాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.చండూరు మండలంలోగల బోడంగిపర్తి గ్రామంలోని బిసి బాలుర గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల గదులను, స్టోర్‌రూం, వంటగది, బాత్రూంలను, డ్రైనేజీలను క్షణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు ఏయే ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్నారని ఆరా తీశారు.భోజనంలో వాడే కూరగాయలు, నూనె తదితర వంటకు సంబందించిన సరుకులను పరిశీలించి నాణ్యమైన వాటిని వంటకు వాడాలని సూచించారు. అన్నం, సాంబారు, కూర, పెరుగును పరిశీలించారు.పాఠశాల భవనం విద్యార్థులు ప్రశాంతంగా చదువు కునేలా కొన్ని మార్పులు చేయాలని ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేస్తున్న విషయాన్ని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులతో మాట్లాడారు.5వ తరగతినుండి తల్లిదండ్రులను వదిలి ఇంతదూరం వచ్చి చదువుకుంటున్న మీకు అన్ని రకాల మౌలిక సదుపాయాలతోపాటు నాణ్యమైన భోజనం అందించడం మా ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు.తప్పకుండా రాబోయే రోజుల్లో బోడంగిపర్తి పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తానని బాగా చదువుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ...మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్





**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన పెల్లెముల దశరథ మృతి బాధాకరమని బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం కుర్మేడు గ్రామంలో దశరథ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వింజమూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు దొంతం సంజీవరెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని బుచ్చమ్మ కుటుంబ సభ్యులను మాజి శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని రఘురాం రావు ,కుంభం శ్రీశైలం,దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, మల్లాచారి, కొప్పుల శివరాజా,యాదయ్య,ఇంద్రకంటి మహేష్ ఇమ్రాన్, శేఖర్, వర్కాల శ్రీకాంత్,బొడ్డు శివ,కురుమేటి వెంకటేష్,యాట శంకర్, వాంకుడావత్ బాల్‌సింగ్,రమావత్ బిచ్యనాయక్,చందర్ నాయక్, రమావత్ శంకర్ నాయక్, సిమర్ల కృష్ణయాదవ్,నిమ్మ శంకరయ్య,ఆరెకంటి మురళి, ఆరెకంటి భార్గవ్, ఆరెకంటి కుమార్,కర్నాటి జంగయ్య,కర్నాటి గోపాల్,గజ్జ నిరంజన్, మిడిదొడ్డి యాదయ్య,మిడిదొడ్డి వెంకటయ్య, ఆరెకంటి నర్సింహ్మా, ఏర్పుల సంజీవ,ఎర్పుల సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు రాజకీయ రిజర్వేన్లు కల్పించాలి

...మహమ్మద్ రియాజ్ పాషా



**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి,జెడ్పీటిసి,మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలకు వారి జనాభా ప్రాతిపదికంగా సీట్లను కేటాయించాలని మాజి కోఆప్షన్ సభ్యులు మహమమద్ రియాజ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ రాజేందర్ సబర్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం సమాజం యొక్క దయనీయమైన సామాజిక ఆర్థిక దుస్థితిని ఎత్తిచూపిస్తుందని కానీ పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమన్నారు.అల్ప సంఖ్యవర్గానికి చెందినవారు కావడం వలన ఎన్నో ఏళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి దూరంగా ఉన్నారన్నారు. ఇందుకు కారణం ఆర్థికంగా వెనుకబడటమని, వీరిని కేవలం ఎన్నికల్లో ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని సీట్లు మాత్రం జనాభా ప్రతిపాదికం కావడంలేదని అన్నారు.ఇట్టి విషయాన్ని మైనార్టీ ప్రజలు గుర్తించాలని ఆయన తెలిపారు.మైనార్టీలకు సముచిత స్థానం కల్పించడం అన్ని పార్టీలు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా అడ్డుపడే విషయంపై పోటీ పడుతున్నాయన్నారు.ఈ కుట్రను మైనార్టీలు గుర్తించాలని,ఎదిరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఒకవేళ కేటాయించినా చిన్నా చితక స్థానాలు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావున మైనార్టీలకు ప్రత్యేకమైన రిజర్వేషన్ జనాభా ప్రాతిపదికంగా కేటాయించాలని ,మైనార్టీలకు కొంతైనా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## దైవచింతనలో మానసిక ప్రశాంతత

...ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:**



దైవ చింతలలో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వం నగర్ గోడుకొండ్ల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీ సంతోషిమాత 12వ వార్శికోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ హాజరై సంతోషిమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో మాజి ఎంపిపి భవాని పవన్‌కుమార్, అంగిరేకుల గోవర్ధన్, అంగిరేకుల గోపాల్,మద్యాల కృష్ణ,ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

...రైతుల డిమాండ్ ,రాస్తారోకో



**చండూరు రూరల్,జనవరి2,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో గల మంజీత్ కాటన్ మిల్లులో ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది.గురువారం అధికారులు,యాజమాన్యం విరుద్ధ ప్రకటనలతో పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు అయోమయానికి గురయ్యారు.గత కొద్ది నెలలుగా పత్తి కొనుగోలు చేస్తున్న అధికారులు నూతన సంవత్సరం సందర్భంగా జనవరి ఒకటో తేదీన ప్రభుత్వ సెలవు ప్రకటించడంతో పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు,తిరిగి 2వ తేదీన కొనుగోలు చేయనున్నట్లు మార్కెట్ అధికారులు మిల్లువద్ద నోటీస్ పెట్టారు.దీంతో రెడోతేదీన రైతులు భారీ సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా పత్తి తీసుకువచ్చారు.కానీ మిల్లులో డిసెంబర్ 31న అగ్నిప్రమాదం జరుగగా, మరమ్మత్తులు చేసే సమయంలో ఆపరేటర్‌కు గాయాలు కావడంతో పత్తి కొనుగోళ్ల నిలిపివేసినట్లు యాజమాన్యం ప్రకటించడంతో రైతులు రాస్తారోకో నిర్వహించారు.పత్తి గొనుగోళ్ల చేపట్టేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

## హిందూ ఉపాద్యాయ సమితి జాతీయ పంచమ మహాసభకు ఆహ్వానం

**చండూరు,జనవరి2,ప్రభాతవార్త:**



ఈ నెల 11న పిఠాపురంలో నిర్వహించబోయే హిందూ ఉపాద్యాయ సమితి జాతీయ పంచమ మహాసభకు ఉపాద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొ నాలని తెలంగాణ ప్రముఖ్ ఇడికోజు రాఘవేంద్రచారి పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను గురువారం చండూరు మండల విద్యాధి కారి ఊట్కూరు సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు.తపస్ చండూరు మండల అధ్యక్షులు దోటి కిషన్‌ప్రసాద్ కరపత్రాలను ఉపాద్యాయులకు పంచారు. హిందూ ఉపాద్యాయ సమితి జాతీయ అధ్యక్షులు మహేష్ దేగల ఆధ్వర్యంలో నిర్వహించబోయే జాతీయ రాష్ట్ర కార్యవర్గాల ఎన్నికలకు ఉభయ తెలుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక యానం ప్రాంతాలనుండి ఉపాద్యా యులు తరలి వస్తున్నట్లు ప్రకటించారు. కమలానంద భారతి, శ్రీనివాసా నంద భారతి, మైసూర్ వేదపండితులు, జాతీయ హిందూ ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో భావండ్ల వీరేశం,గంట వెంకటేశం, సుధీర్‌బాబు,సిహెచ్ రామలింగయ్య, వెంకట్‌రెడ్డి, సతీష్,శ్రీనివాస్,కరుణాకర్‌రెడ్డి,సైదులు,తదితరఉపాద్యాయులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు

**మునుగోడు,జనవరి2,ప్రభాతవార్త:** మండలంలోని చీకటిమామిడి గ్రామ టిఆర్ఎస్ నాయకులు పగిళ్ల జానీ తండ్రి మారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్,మండల నాయకులు పరమేష్,మారగోని అంజయ్యలు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు పరామర్శించి ,వారి కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమలో పగిళ్ల చంద్రయ్య,ఎడవెల్లి సురేష్,గ్రామశాఖ అధ్యక్షులు సింగం సైదులు,ఎరుకొండ శ్రీనివాస్, జీడిమడ్ల జలెందర్,కొమ్మినేని పద్మారావు,బోయపర్తి సురేందర్, బంగారు రవి,జీడిమడ్ల శివకృష్ణ,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరు పారుదలకు పైపులైన్ ఏర్పాటు

### సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శ్రమదానం

**చిట్యాల రూరల్, జనవరి 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపరిధిలోని సుర్కంటిగూడెంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం శ్రమదానం చేపట్టారు. సుర్కంటిగూడెంలోని ఓ డ్రైనేజీని అసంపూర్తిగా నిర్మించి వదిలేయడంతో వర్షం నీటితో పాటు మురుగు నీరు నిలిచిపోయి ప్రజలకు అసౌకర్యంగా మారింది. మురుగునీరు పారేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కాల్వను తీయించి, సిమెంటు పైపులను ఏర్పాటు చేసి మురుగు నీరు నిల్వకుండా తగిన చర్యలు చేపట్టారు. డ్రైనేజీ అసంపూర్తి పనులను చేయించి సమస్యను పరిష్కరించిన సీపీఐ(ఎం) సభ్యులను సుర్కంటిగూడెం వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ



సభ్యుడు పంది నరేష్, శాఖ కార్యదర్శి సుర్కంటి మోహన్ రెడ్డి, నాతి వెంకటరామయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, గడ్డం నర్సి రెడ్డి, అరూరి శంభయ్య, సుర్కంటి రాంరెడ్డి, అరూరి నరసింహ, మేడి యాదయ్య, సుర్కంటి నర్సి రెడ్డి, గోలి నరసింహ, పాపిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వెంక రెడ్డిని రాజగోపాల్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దైద

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 2*

గురువారం హైదరాబాద్ లో సెక్రటేరియట్లో రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రా పి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచి వాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేసిన. దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి నామిరెడ్డి కృష్ణారెడ్డి ఒంటెపాక



నక్షత్ పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నమెంట్ కు ఎంపికైన విజయ్ కుమార్

*చిట్యాల రూరల్, జనవరి 02, ప్రభాతవార్త :*



అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ ఆధ్వర్యంలో చెన్నైలోని మేయర్ రాధాకృష్ణన్ హాకీ స్టేడియంలో ఈనెల 3నుండి 7వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సి టీ హాకీ (పురుషుల) టోర్నమెంట్ 202425కు గాను చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్సు విజయ్ కుమార్ మహాత్మాగాంధీ యూనివర్సి టీ (ఎంజీయూ) నల్గొండ హాకీ జట్టుకు ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఈసందర్భంగా విజయ్ కుమార్ హాకీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఆగ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్తులు ఆయనను అభినందించారు. హాకీ టోర్నమెంట్ లో రాణించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీకి స్థలం కేటాయించాలి

### సొంత భవనానిన్ని నిర్మించాలి



**నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త** అద్దె భవనంలోనే కోనసాగుతున్న నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు స్థలాన్ని కేటాయించి సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని మండల తహశిల్దార్‌కు విన్నవించారు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్, ఉమ్మడ ఇజిల్లా కన్వీనర్ ఎల్ల వమాలింగం. గురువారం కళాశాల విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో ఎల్.వెంకటేశ్వర్ రావుకు వినతి పత్రాన్ని అందించి మాట్లాడారు. స్థలం కేటాయిస్తే ఇంటర్‌బోర్డు నుండి పక్క మండలాల మాదిరిగా నిధులు కడా అందుతాయని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలుగా తరగతులు నడుస్తున్నా సొంత స్థలం లేదు, సొంత భవనం లేదు కనుక ప్రభుత్వ నాయకులు విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి సహకిరంచాలని కోరారు. కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం , మల్లేష్ గౌడ్, సురేష్, రాజేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త*



నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునుగోడు శాసన సభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, ఎల్లెందుల లింగస్వామి, బొడిగె స్వామి, చిక్కుళ్ళ శివ, మధుసూధన్ రెడ్డి, అశోక్, మండల నాయకులు, మాజి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ

*నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త*

ఫ్లోరిన్ నీళ్ళను త్రాగకుండా ప్రజలు మంచి నీటిని త్రాగడానికి వీలుగా వాటర్ ప్లాంట్‌లను ఉపయోగించుకుంటున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో దాతల సహకారంతో ఇటువంటి వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి కొందరు దాతలు ప్రజలకు సేవలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు నకిరేకల్ వాసన సభ్యులు వేముల వీరేశం. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఎంకె ఆక్వాటెక్ వారి బిజినెస్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎజెన్సీ నిర్వాహకులు కంబాలపల్లి మల్లేష్ మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా సరసమైన ధరలకు వాటర్ పాల ంట్‌లను అందించడంతో పాటు నాణ్యమైన సేవలను కూడా అందించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నతుమ్మలగూడెం మాజి సర్పంచ్ రాజు, స్థానిక నాయకులు, పలువురు వ్యాపరస్థులు పాల్గొన్నారు.






## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 21).*



నకిరేకల్ మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు నయిం ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.. నకిరేకల్ పట్టణానికి చెందిన కంచర్ల బ్రహ్మాచారి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మరియు నకిరేకల్ పట్టణానికి చెందిన గోరిబి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు..

## క్రీడలు మానసిక స్ఫూర్తికి దోహదపడుతాయి



**నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త** క్రీడలు మానసిక స్ఫూర్తికి, శరీర దారుఢ్యానికి దోహద పడతాయని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. గురువారం మండలంలోని యల్లారెడ్డి గూడెంలో ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డితో కలిసి టోర్నమెంటును ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో కిట్టు, నరేందర్ రెడ్డి, క్రీడాకారులు, గ్రామయువత తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణికి ఆహ్వానం

*నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త*



మండలంలోని మాండ్ర కక్కిరేణి శివార్లలో నార్లగుట్ట పై స్వయంభు వుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా నిలుస్తున్న శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి స ం ద ర్భ ం గా నిర్వహించనున్న శ్రీ ఉత్తరగిరి కరుణ లక్ష ఈమ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం దంపతులకు ఆహ్వానం అందించారు ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి కళ్యాణోత్సవానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో మాండ్ర గ్రామ మాజి సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, మెట్టు రాములు, మెట్టు వంకర్, నోముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు**

**బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి:**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**






**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 2** నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నాము అని ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్మైల్ట్రీ! కార్య క్రమంలో ఎస్పీ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పి పోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ ల లో , మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చ రించారు. పరి శ్రమలు, (బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకా ణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంబంధిత యాజ మాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చ రించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ఎస్పీ కోరినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ,అస్సిస్టెంట్ లేబర్ ఆపిసర్ కృష్ణవేణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల 24వ రోజు నిర్వహిత సమ్మె

**రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ**

**నల్గొండ జిల్లాలో స్థానిక పెద్ద గడియారం సెంటర్లో భారీ మానవహారం**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** జనవరి 2సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లాల్లో 24వ రోజు నిరోధిక సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త సంవత్సరంలోనైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మా కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని తక్షణమే ప్రభుత్వం స్పందించి పే స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక పెద్ద గడియారం సెంటర్లో భారీ మానవహారం నిర్వహించి అక్కడి నుండి జిల్లా విద్యాశాఖ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు దాదాపు 7 కిలోమీటర్లు శాంతియుత మహార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురీ కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల పక్షాన రాష్ట్ర ముఖ్య మంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత 24 రోజులుగా శాంతియుతంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వానికి మా యొక్క వేదనను తెలియజేస్తున్నా ప్రభుత్వం స్పందించ లేదని తక్షణమే విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్య, చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా

**...ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయం**

**..పార్టీలో సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త**

**...రూ. 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన**

**...మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** బిఆర్ఎస్పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ భరోసా ఇచ్చారు.చింతపల్లి మండలం ధైర్యపురి తండాకు చెదిన రమావత్ కేశవులు బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు.కేశవులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,బిఆర్ఎస్లో సభ్యత్వాన్ని పొంది ఉన్నందున వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది.గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ లక్ష్మికు మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఉద్యమపార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బిఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు.కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందన్నారు.బిఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లయితే నామినీకి రూ.2లక్షల బీమా చెక్కును బిఆర్ఎస్ పార్టీ అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్రెడ్డి,పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,ఉజ్జయిని రఘురాంరావు, కుంభం శ్రీశైలం,యాదయ్య,గండేటి వెంకటయ్య,రమావత్ బిచ్యనాయక్,మాజి సర్పంచ్ వాంకుడావత్ బాల్సింగ్,వాంకుడావత్ చందర్నాయక్,వాంఢావత్ బిచ్యానాయక్,రమావత్ బిచ్యనాయక్,రమావత్ నాయక్ రాములు,సిమర్ల శ్రీనుయాదవ్,ధైర్యపురి తండ గ్రామశాఖ అధ్యక్షులు మెగావత్ కళ్యాణ్నాయక్,ఎస్కె మహ్మద్,సభావత్ రమేష్,రమావత్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నాయకులు

**రూ.13 వేల విలువ గల బ్లాంకెట్లు, నోట్ పుస్తకాల అందజేత**



**కట్టంగూర్, జనవరి 2, ప్రభాతవార్త** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియస్ (టి.జి.ఆర్.యస్.ఏ) నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు జిల్లా కలెక్టర్ జె.శ్రీనివాస్ ను, జిల్లా రెవెన్యూ అధికారి అమరేందర్ ను, నల్లగొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి తదితరులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భముగా పేదల సహాయార్థం పంపిణీ చేయుట కొరకు రూ.13 వేల 775ల విలువ గల బ్లాకెట్లు, పేద విద్యార్థుల కొరకు నోట్ పుస్తకములను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికీ అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసో సియేషన్ (టి.జి.ఆర్.యస్.ఏ) జిల్లా అధ్యక్షులు, కట్టంగూర్ మండల గిర్దావర్ సిరిగిరి కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు, కట్టంగూర్ డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య, జిల్లా ఉపాధ్యక్షులు జి.వి.యస్. రామారావు, కోశాధికారి బిట్ల వరప్రసాద్, సంఘం నాయకులు మల్లిఖార్జున్, సంధ్య, అలివేలు, రాజు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన తహశీల్దార్ ప్రసాద్

కట్టంగూర్, జనవరి 2, ప్రభాతవార్త



కట్టంగూరు మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు జిల్లా కలెక్టర్ జె.శ్రీనివాస్ ను, జిల్లా రెవెన్యూ అధికారి అమరేందర్ ను, నల్లగొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి తదితరులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్

*భువనగిరి రూరల్ జనవరి 2 (ప్రభాతవార్త) :*

సివిల్ సప్లయి కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రేట్లను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సివిల్ సప్లయి హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి, దిగుమతి పనులను నిలిపివేసి చేస్తున్న నిరవధిక సమ్మె 2వ రోజు యథావిధిగా కొనసాగుతున్న సందర్భంగా భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు గోద శ్రీరాములు మద్దతు తెలిపి మాట్లాడుతూ సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రెండు సంవత్సరాలకు ఒక్క సారి కూలి రేట్ల పెంపుపై అక్టోబర్ 2024 న సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగిందని, 3 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ ఒప్పంద అమలు చేయనందున అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 100 మంది హమాలీలు, స్వీపర్లు పనిచేస్తున్నారని హమాలీల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితం కావడంతో పేద ప్రజలకు రేషన్ బియ్యం అందడం లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి జి. ఓ ను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముదుగుల స్వామి, మామిండ్ల సత్య నారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు పెట్టుబడి సాయం పెంచినందుకు మోడీకి పాలాభిషేకం.....

*ప్రభాతవార్త బొమ్మలరామారం జనవరి 2:*

నూతన సంవత్సర కానుకగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న పిఎం కిసాన్ నిధి 6000 నుండి 10000 రూపాయలు పెంచినందుకు, పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రెండు కోట్ల ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయాన్ని హర్షిస్తూ గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపు మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని నరేంద్రమోదీ గారు రైతుల బంధ వుడని కొనియాడారు.. ఇచ్చిన మాట ప్రకారం దేశ ప్రజలకు ప్రతి ఒక మాట నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం ముందుంటుందని అన్నారు..అదేవిధంగా ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 6 గ్యారెంట పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు అరకొర హామీలను తప్ప అసలు హామీలు గాలికి వదిలి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని.గత ప్రభుత్వం ఉన్న వాడికి మాత్రమే లాభం చేకూరే లాగా రైతు బంధు పెట్టి రాబందులగా ఉంటే ఈ ప్రభుత్వం మాత్రం రైతు భరోసా అని రైతుకు ఏ భరోసా లేకుండా చేసిందని 6 గ్యారెంటీలు 60 అబద్దాలు చెప్పి తెలంగాణ ప్రజలను నిండా ముంచేసారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంని చూసి బుద్ది తెచ్చుకొని రైతుల మేలు కోసం పని చేయాలని లేని పక్షంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ రైతుల గొంతుగా నిలుస్తామని తెలిపారు..మరొక్కసారి తెలంగాణ రైతుల పక్షాన కేంద్రం లోని ప్రభుత్వానికి దేశ ప్రధాని నరేంద్రమోడీ కీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చిమ్ముల రవీందర్ రెడ్డి బిజెపి నాయకులు బండి మహేష్ గౌడ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు



# సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ

*భువనగిరి రూరల్ జనవరి 2 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించి, పాఠశాలల హాజరు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడీ యరాజు డిమాండ్ చేశారు, జిల్లా కేంద్రంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులే సమయపాలన పాటించకుండా, విధులకు గైర్హాజరై విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితి నెలకొందని యాదాద్రి భువనగిరి జిల్లాలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన16 మంది ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డిఈఓ ఆదేశాలను అభినందించారు. అలాగే జిల్లాలోని అనేక పాఠశాలల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాత్ర చేసినప్పుడు అనేక పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు రాని పరిస్థితి నెలకొందని, పాఠశాలకు వెళ్లకుండా విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తున్న మరికొంతమంది ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, బుగ్గ ఉదయ్,మైసూల నరేందర్,పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రిని ఎమ్మెల్యేను కలిసిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు.

*మోత్కూర్ జనవరి 2 (ప్రభాతవార్త)*

మోత్కూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు గురువారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తుంగతుర్తి మునుగోడు ఎమ్మెల్యేలు మందుల సామ్యూల్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గ అభివృద్ధి మరియు మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిందిగా కోరినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, డాక్టర్ లక్ష్మీ నరసింహా రెడ్డి, అవి శెట్టి అవిలుమల్లు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ గొని రామచంద్ర గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, అవి శెట్టి స్వామి పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*వలిగొండ జనవరి 2 (ప్రభాతవార్త) :*

మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి బాబురావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎంపీటీసీ నీలం లలితకు ఆర్థిక 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, చిల్లరి స్వామి. నలబోలు ధర్మేందర్,వలమల బిక్షపతి, నీలం నరేష్,నీలం సుమన్,కట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం:

*ఆత్మకూరు (ఎం) జనవరి 2 (ప్రభాతవార్త) :*

మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన సంగపాక చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య వారి కుటుంబాని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# పెట్టుబడి సాయం పెంపు హర్షణీయం:

*ఆత్మకూరు(ఎం) జనవరి 2 (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కిసాన్ సన్మానిధిని రూ.6 వేల నుంచి రూ. 10 వేల రూపాయల వరకు పెంచడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు.కాశీనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిసాన్ సన్మానిధి ప్రతి రైతుకు రూ.10 వేలు, 50 కేజీల డిఏపి రూ.1350 రూపాయలు ప్రతి రైతుకు ఫసల్ బీమా సౌకర్యాన్ని ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బల .ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోత కార్యదర్శి బండారు. సత్యనారాయణ, ఎస్సీ బిజెపి మండల ఉపాధ్యక్షులు బూడిద. నరసింహ, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మధు, భూత్ అధ్యక్షులు సాయి రెడ్డి ,చంద్రా రెడ్డి , లోడి.వెంకటయ్య, విజయ్, యువమోర్చా నాయకులు లోడి.సాయి , సూర్య తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

*మిర్యాలగూడ, జనవరి 2 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తాము అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు కందుల నర్సింహారెడ్డి అన్నారు. ఎంపి రఘువీర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని దామరచర్ల మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత





పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులుబండా వెంకటరెడ్డితో కలిసి బోధన సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులతో పాటు అన్ని విధాల సహకరిస్తామన్నారు.పదోతరగతి విద్యార్థులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పేరుప్రతిష్టలు నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో చందాల ప్రశాంత్, శివకుమార్, విజయ్‌యాదవ్, షఫీ, విజయ్, వినయ్, ప్రభాకర్‌లతోటు యువజన కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలంఅవంతీపురం గ్రామంలో గల వృద్ధాశ్రమంలో కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల పార్టీ ప్రధాన కార్యదర్శిబొంగరాల కిరణ్ అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వస్కుల గోపి, కుక్కల సురేష్, వస్కుల నగేష్, శ్రీకాంత్, ఇరుగు సతీష్,హరితేజగౌడ్, కిట్టు, సైదులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## సివిల్ సప్లయ్ కార్మికుల నిరవధిక నిరసన

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 2 (ప్రభాతవార్త)*

రాష్ట్రవ్యాప్త సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల కూలీ హక్కుల డిమాండ్‌తో నిరసన చేస్తున్న కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ యా ర్డులో ఏఐటియుసి అనుబంధ హమాలీ కార్మికులు



గురువారం నిరసన సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లా డుతూ హమాలీ కార్మికుల వేతన విషయంలో రెండు సంవత్సరాలకొకసారి కూలీ రేట్లు పెంపు విషయంలో ప్రభుత్వ సివిల్ సప్లయ్ అధికారుల వైఖరిని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సివిల్ సప్లయ్ కమిషనర్‌తో జరిగిన చర్చలలో భాగంగా గత దసరా పండుగ సందర్భంగా ఒక బస్తాకు రూ.29 బోనస్ యూనిఫాం తదితర ఒప్పందాలు జరిగినా జీవో విడుదల చేసి ఇవ్వాల్సిన నదుపాయాలు ఇంత వరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిఎడల నిరసన కార్యక్రమం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మి కులు బాణోతు సైదులు,పందుగ వెంకన్న,పానుగోతు గోపి,బాలాజీ,బాణోతు భిక్షం,జట్టి వెంకన్న,చక్రాల వెంకన్న,గొల్లగోపు వీరేశం,లింగమ్మ,ములకలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మిర్యాలగూడ మిల్లర్స్

*మిర్యాలగూడ, జనవరి 2 (ప్రభాతవార్త)*

నూతన సంవత్సర 2025 వేడుకల సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు







కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)లు పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంహాస్టల్ విద్యార్థులు చలికాలం ఇబ్బందులుపడుతున్న దృష్ట్యా తమవంతు చేయూత అందించేందుకు మిల్లర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో వంద బెడ్‌షీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లులున్నారు. అదే విధంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, తహశీల్దార్ హరిబాబులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*మిర్యాలగూడ, జనవరి 2 (ప్రభాతవార్త)*

అడవిదేవులపల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజ నవాడలో గురువారం నూతన సంవత్సర 2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు మౌనిక,



ఉపాధ్యాయురాలు నసీమున్నిసాబేగం, శారదలతోకలిసి కేకట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు, స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు తప్పని సరిగా హాజరుకావాలని,క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, హెల్పర్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌గోస్వామి మృతదేహం లభ్యం

*మిర్యాలగూడ, జనవరి 2 (ప్రభాతవార్త)*

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఐలాపురం వద్ద నాగా ర్జున సాగర్ ఎడమకాల్వలో ఈ నెల 1న సాయంత్రం కార్తీక్ మిశ్రా, విజయ్‌గోస్వామిలు గల్లం తైన విషయం తెలిసిందే. మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, మిర్యాలగూడ గ్రామీణ ఎస్ ఐ-2వెంకటేశ్వర్లు అధ్వర్యంలో గాలింపు చర్యలకు ప్రత్యేక బృం దాలను ఏర్పాటు చేశారు. కాగా గురువారం విజయ్‌గోస్వామి మృతదేహంసూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు రిజ్వాయర్‌లో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కార్తీక్ మిశ్రా కోసంగాలింపు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

## ఏపిఎమ్ ల,జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన,భాషపాక చంద్ర శేఖర్

*:మాడుగుల పల్లి, జనవరి 02 (ప్రభాత వార్త)*

నల్లగొండ జిల్లా (ఏపీఎమ్) ల యూనియన్ ప్రధాన కార్యదర్శి గా, మాడుగులపల్లి మండల ఏపిఎమ్ భాష పాక చంద్ర శేఖర్ ఎన్నికైనట్లు, ఈ సందర్భంగా జిల్లా (డిఆర్డిఓ ) పి డి శేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏపిఎమ్ భాష పాక చంద్ర శేఖర్. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్ద దేవులపల్లి రిజర్వాయర్ లో గుర్తు తెలియని మహిళా మృత దేహం

*:మాడుగులపల్లి, జనవరి 02 (ప్రభాత వార్త)*

పెద్ద దేవులపల్లి రిజర్వాయర్ లో, గుర్తు తెలియని అవివాహిత మహిళ మృతదేహం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు. మాడుగులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం, మాడుగులపల్లి మండలం పెద్ద దేవులపల్లి రిజర్వాయర్ లో గుర్తు తెలియని మహిళా మృత దేహాన్ని చూసిన వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు, మృత దేహాన్ని గుర్తించినట్లు తెలిపారు, మృతురాలు అవివవాహిత కావచ్చు అని,ఆమె ఒంటిపై మెరూన్ కలర్ టాప్, రెడ్ కలర్ లెగ్గిన్ ధరించినట్లు, అందాజా 20,30 సంవత్సరాల వయస్సు ఉండవచ్చని,ఆమెను గుర్తించిన వారు మాడుగులపల్లి (ఎస్ ఐ) 8712670192, మిర్యాలగూడ రూరల్ (సి ఐ) 8712670151 నెంబర్ లకు కాల్ చేయవలసినదిగా తెలిపారు

## సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకు క్షీరాభిషేకం

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ప్రసాదం తయారీ లో వినియో గించే నెయ్యి మదర్ డెయిరీ నెయ్యి సరఫరాకు సూత ప్రాయంగా అంగీకారం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డిరెడ్డి, డైరెక్టర్లు క్షీరాభిషేకం నిర్వహించారు.



## కుందూరు రఘువీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి

*: వేముల్లపల్లి , జనవరి 02 (ప్రభాతవార్త)*

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ని, ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలసి, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంతరెడ్డి . ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ, నూతన సంవత్సరంలో, నూతన ఆలోచనలు కలిగి వారి,



వారి రంగాలలో అభివృద్ధి ని సాధించాలని, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు అయ్యాక చేసిన అభివృద్ధి ని, ప్రజలలోకి తీసుకుపోయి, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకై కృషి చేయాలనీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## బైక్ అదుపుతప్పి యువకునికి తీవ్ర గాయాలు

*వేములపల్లి, జనవరి 2, (ప్రభాత వార్త)*

ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్న యువకుడు సాయి. డాక్టర్లను సంప్రదిస్తే చికిత్స కోసం 8 లక్షలు అవసరం. రెక్కాడితే .....డొక్కాడని కుటుంబం. తల్లి మారిపెద్ది సైదమ్మ కన్నీరు...మున్నీరు. సహాయం కోసం ఎదురుచూపులు. వేముల పల్లి జనవరి 2 వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన మారిపెద్ది సైదమ్మ కుమారుడు మారిపెద్ది సాయి భీమారం మిర్యాలగూడ రోడ్డు మార్గంలో బైకు అదుపుతప్పి తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ యువకునికి నాలుక తెగిపోవడం, దౌడ ఎముకలు విరగడం కనుబొమ్మలు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్నాడు. వెంటనే హైదరాబాదులోని అమీర్పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స కోసం సంప్రదించారు. యువకునికి వైద్యులు శస్త్ర చికిత్స కోసం దాదాపు 8 లక్షల రూపాయలు ఖర్చవుతుందని చెప్పారు. ప్రస్తుతానికి వారి వద్ద ఉన్న కొంత డబ్బుతో వైద్యం చేయించారు. ఆ కుటుంబం రికార్డుతే..... డొక్కాడని కుటుంబం కావడంతో ఆ తల్లి దిక్కు దిక్కుతోయని పరిస్థితుల్లో ఉన్నది. ఇప్పుడు అంత డబ్బు ఎక్కడి నుండి తేవాలో ఆమెకు పాలు పోవడం లేదని వాపోతోంది. నేను ప్రతిరోజు కూలి పనులు చేసుకుంటూ కుమారులను పోషించుకుంటున్నానని పేర్కొంటుంది. ప్రస్తుతం ఆరోగ్యం పరిస్థితి చాలా ఇసమయంగా ఉండడంతో నోటిమాట బంద్ కావడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థ, దాతలు మానవత్వవాదులు,యువకులు తమకు తోచిన విధంగా సహాయం చేసి ప్రాణాలు మా కుమారుడు సాయి ని కాపాడాలని కోరుతుంది. ఫోన్ పే నెంబర్ 8978844148.

## ఘనంగా గోవింద మాల మండల పూజ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు మరియు అర్చక బృందం స్వామివారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం పాలు పెరుగు తేనె నెయ్యి పండ్లరసాలు శుద్ధోదకం గంధోదకం పుష్పోదకం ఫలోదకములతో ధూప దీపాలతో ఘనంగా మండల పూజ నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అభిషేక మండపంలో అలంకరించి అభిషేకించి పది రకాల పూలతో పండ్లతో అర్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు తదనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు



హరిచరణ్ ఆచార్యులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణ ఆచార్యులు ఫణికుమార్ ఆచార్యులు గోవింద మాల భక్తులు శ్రీనివాస్ నాగరాజు చంద్రశేఖర్ రమేష్ బూర నాగరాజు బూడిద శేఖర్ వెంకటాచారి ఫణి కుమార్ ఆండాలు గోష్టి వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సూర్యాపేట వార్త

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

తిరుమలగిరి జనవరి 2 ప్రభాతవార్త.



లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణి చేశారు. గవర్నర్ కన్న పరశురామ్ జన్మదిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మొండ్రాయి తిరుమలగిరి వారి ఆధ్వర్యంలో 100 ల బియ్యంను,ధాతలు లయన్ డి గణేష్ 50, లయన్ రామచంద్రన్ గౌడ్ 25, లయన్ డి సుందర్ 25 లు పంపిణి చేసినారు ఈ కార్యక్రమం లో అధ్యక్షులు లయన్ సోమేష్,కార్యదర్శి లయన్ గణేష్, ట్రెజరర్ లయన్ రమేష్, లయన్ రామచంద్రన్ గౌడ్ లయన్ కందుకూరి లక్ష్మయ్య, లయన్ గిరి గౌడ్, లయన్ సుందర్, వాటం సత్యనారాయణ, వాటం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా 400ల ప్రత్యేక బస్సు సర్వీసులనునడపనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్లో చేపట్టిన బస్టాండ్ ఆవరణ ఫ్లోరింగ్తో పాటు మహాలక్ష్మి టాయిలెట్స్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగకు సూర్యాపేట నుంచి హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడెం పట్టణాలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో అన్ని ఆర్టీసీ డిపోల్లో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తూ ఆర్టీసి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని గ్రామాలకు ఆర్టీసి బస్సు వెళ్ళేలా డ్రైవర్ల ఫిట్మెంట్ అనంతరం విడుతల వారీగా గ్రామాలకు నూతన సర్వీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని భద్రతతో కూడిన సురక్షిత ప్రయాణం చేసి తమ స్వగ్రామాలకు చేరుకోవాల్సిందిగా కోరారు. ఆయన వెంట డిపో మేనేజర్ సురేందర్, సీఐ సైదులు, ఎఈ కిరణ్, ఎల్బీ ప్రభాకర్, ఆర్.వి.సింగ్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు యూసుఫ్ తదితరులు ఉన్నారు.

# పెంచిన కూలీ రేట్ల జి ఓ ను అమలు చేయాలి

తుంగతుర్తి. జనవరి.3. ప్రభాతవార్త

సివిల్ సప్లై హమాలీలకు పెంచిన కూలీరేట్ల జీవోను వెంటనే అమలు చేయాలని గురువారం సివిల్ సప్లై హమాలి యూనియన్ బొంకురి శ్యాంసుందర్. ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజా రాములు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సివిల్ సప్లై హమాలి యూనియన్ ఏఐటీయూసీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం హమాలి యూనియన్ నిరవధిక సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ సివిల్ సప్లై కమిషనర్. హమాలీల మధ్య జరిగిన ఒప్పందంలో పెంచిన కూలీరేట్లను వెంటనే అమలు చేయాలని. ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్న హమాలీలకు ఏరియల్ అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సివిల్



సప్లై హమాలీల గోదాం యూనియన్అధ్యక్షుడు బొంకురి ఎల్లయ్య.ఎం వెంకన్న.లక్ష్మయ్య.వీరస్వామి. అవిల య్య. ఎల్లయ్య. సురేష్.రవి .హరికృష్ణ.రమేష్.వెంకన్న.తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు అల్పాహారం

తిరుమలగిరి జాలవరి 2 ప్రభాతవార్త.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో తిరుమలగిరి మండల కేంద్రంలోని మల్లేశ్వరి థియేటర్ యాజమాన్యం అనంతుల దుం గ్రాప్రసాద్ ఆర్థిక సాయంతో అల్పాహారం అందించడం జరిగింది గుం రువారం అనగా 2 తారీకు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ప్రతిరోజు పాఠశాలలోనే 74 మంది పదోతరగతి విద్యార్థులకు సరిపడా అల్పాహారం అందిస్తారని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాసులు వారికి విద్యార్థులు తరపున పాఠశాల బృందం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం

రాజాపేట జనవరి 2 ప్రభాతవార్త.



రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో గురు వారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం భవనం వద్ద మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతమైంది. అనేకమంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు మోకాళ్ళనొప్పులకు, నడుము నొప్పులు,దగ్గు, దమ్ము, జ్వరం, నడుము నొప్పి, ఆయాసం,తలనొప్పి,ఆకలి లేకపోవడం,సర్ది, దురద, బలానికిమందులు,చిన్నపిల్లలకి మరియు రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు ఇతర మందులు కూడా ఉచితంగా పరీక్షలు చేసి పంపిణీ చేశారు. ఎవరికైనా రక్త పరీక్షలు, ఎక్రేలు, స్కానింగ్ లు బలానికి మందుల, సీటి మెదడు, మోకాళ్ళకు, నడుముకి ఎం. ఆర్.ఐ. స్కానింగ్ లు, ఆపరేషన్ లు అవసరమైన వారికి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగానే చేస్తామని డాక్టర్ల క్యాంప్ బృందం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మా గ్రామంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్య బృందం వారు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ క్యాంపు ద్వారా 200 మందికి పేషంట్లకి అవసరం ఉన్న వ్యక్తులకు వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినందుకు రఘునాథపురం గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆరోగ్యపరంగా ఇబ్బంది ఉన్న వ్యక్తులను శుక్రవారం హాస్పిటల్ వారు రఘునాథపురంకు హాస్పిటల్ నుండి బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని టెస్టుల్లో స్కానింగ్ లు,కండ్ల పరీక్షలు చేయించుకునే వారిని హాస్పిటల్ వరకు ఉచిత బస్సు సౌకర్యం లో తీసుకెళ్లి వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని తదుపరి వారిని రఘునాథపురం లో బస్సులో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు

# పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

తుర్కపల్లి , జనవరి 2 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పీ ఆర్ టి యు టి ఎస్ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్లు, టేబుల్ క్యాలెండర్ ను ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంఈఓ మాలతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, పంచాయితీ రాజ్ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు బల్ల ఉపేందర్ రావు లు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరింత శ్రమను వెచ్చించి పేద పిల్లలు చదువుతున్న బడులను విజ్ఞాన కేంద్రాలుగా మారుస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేలా ఛాయ శక్తుల ప్రయత్నించాలని అన్నారు. తుర్కపల్లి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఉపాధ్యాయులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సహ కారాన్ని తప్పకుండా అందిస్తామని అన్నారు . నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు బాశెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు గంధం శ్రీధర్, మహిళా ఉపాధ్యక్షురాలు అరుణ, జిల్లా ఉపాధ్యక్షులు రాజగోపాల్, సోషల్ మీడియా కన్వీనర్ నీల రమేష్, సభ్యులు బండి మధుకర్, దూదిపాల జ్యోతి, ఏ.మీనా, భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## బూత్ అధ్యక్షుల ఎన్నిక

తుర్కపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వాసా లమర్రి గ్రామంలో బిజెపి 49వ బూత్ అధ్యక్షునిగా దుదుక బాబు, 50వ బూత్ అధ్యక్షునిగా నీలం నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు .రాబోవు స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ నాయకులు పలుగుల ఆంజనేయులు, పలుగుల మధు, పోగుల ప్రశాంత్, హాజీపురం కృష్ణ ,ఆకుల శ్రీను, గడ్డమీది మధు, పలుగుల అనిల్, పలుగుల నరేష్ పాల్గొన్నారు



## ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలి

*ఆలేరు, జనవరి 2 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలని మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లు ఆనంద్ శ్యాం ప్రసాద్, ఇమ్రాన్ అహ్మద్ లు అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని జె ఎం జె పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలపై 2025 అవగాహన పెంచుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రైతు జిల్లాగా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని కోరారు. అతివేగంగా వాహనాన్ని నడపకూడదని సూచించారు. 18 సంవత్సరాలు



నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకొని వాహనాన్ని నడపాలని కోరారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారౌ డ్రైవింగ్ లేనిదే వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఎంజే పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఆలేరు మండల పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఆలేరు ,జనవరి 2 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పద్మశాలి నూతన కార్యవర్గాన్ని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు తీరం దాస్ ధనంజయ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సామల సత్యనారాయణ ఉపాధ్యక్షునిగా అమృతం నరసింహులు, చింతకింది బలరాం, గుండు బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా అంకం రాజు కోశాధికారిగా అంకం మల్లేశం కార్యదర్శిలు ఎలగందుల రామ బుషి, కుర్రి మార్కండేయ ప్రచార కార్యదర్శిగా ఎలగందుల సిద్దులు కార్యవర్గ సభ్యులు భేతి నరేందర్, రచ్చ ఆంజనేయులు, చింతకింది నర్సింలు, మాదూరి యాదగిరి ,మాధూరి పుండరీకం, ఎలగందుల రాజు, గౌరవ సలహాదారులుగా దాసి శంకర్, కటకం వెంకటేశం, సీస శ్రీహరి, ఎలగందుల లక్ష్మీనరసయ్య, నోముల వాసుదేవు,రచ్చ రామనర్సయ్య, పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు ఆలేరు మండల పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్ని కఆలేరు ,జనవరి 2 ప్రభాతవా ర్తయాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పద్మశాలి నూతన కార్యవర్గాన్ని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు తీరం దాస్ ధనంజయ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సామల సత్యనారాయణ ఉపాధ్యక్షునిగా అమృతం నరసింహులు, చింతకింది బలరాం, గుండు బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా అంకం రాజు కోశాధికారిగా అంకం మల్లేశం కార్యదర్శిలు ఎలగందుల రామ బుషి, కుర్రి మార్కండేయ ప్రచార కార్యదర్శిగా ఎలగందుల సిద్దులు కార్యవర్గ సభ్యులు భేతి నరేందర్, రచ్చ ఆంజనేయులు, చింతకింది నర్సింలు, మాదూరి యాదగిరి ,మాధూరి పుండరీకం, ఎలగందుల రాజు, గౌరవ సలహాదారులుగా దాసి శంకర్, కటకం వెంకటేశం, సీస శ్రీహరి, ఎలగందుల లక్ష్మీనరసయ్య, నోముల వాసుదేవు,రచ్చ రామనర్సయ్య, పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు టి ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*మోటకొండూర్ ప్రభాత వార్త జనవరి 2*

నూతన సంవత్సర క్యాలెండర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కార్యాలయం ఆవరణలో గురువారం మండల విద్యాధికారి కె రఘురాం రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో విద్యాశాఖకు వన్నెతెచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కే ఉమా శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొడపర్తి సోమయ్య, కడారి



నర్సిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్, మండల అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్ ,మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, రమాదేవి, గోపాల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గం సమన్వయ కృషితోనే అభివృద్ధి తోడ్పడుతుంది

*ఆలేరు, జనవరి 2 ప్రభాతవార్త*

ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సమన్వయం కృషితోనే అభివృద్ధి తోడ్పడిందని పిఏసిఎస్ ఛైర్మన్ మొగుల గాని మల్లేష్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా జన సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. గతంలో కంటే మా పాలకవర్గం హాయంలో ఆలేరు మండల రైతులకు క్రాప్ లోన్లు, సెల్ఫీ లోన్లు, దీర్గ కాళికా రుణాల, ఎడ్యుకేషన్ లోన్, అందజేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శంకరయ్య,జిల్లా డైరెక్టర్ రాంచంద్రయ్య, మాజీ ఛైర్మన్లు మొరిగాడి చంద్రశేఖర్,సముద్రాల కుమార్,తీరుపెల్లి బాపురెడ్డి,దార జోగయ్య, సల్ల బుచ్చిరెడ్డి, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ చింతకింది చంద్రకళ, సీఈవో వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య, ఎగిడి యాదగిరి,పిఏసిఎస్ డైరెక్టర్లు బీస కృష్ణంరాజు,కట్టగుమ్మల సాగర్ రెడ్డి,



దారేడి శేఖర్ రెడ్డి, మారుపెల్లి బిక్షపతి, దడిగే అంజయ్య, కుల సిద్ధులు, ఆరె మల్లేష్, గవ్వల నరసింహులు, కో ఆప్షన్ నెంబర్ ఉపేష్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కోటిరెడ్డి, రైతులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,సత్య రాజయ్య,కిష్టయ్య,శంకరయ్య నాయిని రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిపిఎస్ రద్దుచేసి, పిఆర్సి ప్రకటించాలి

*రాజపేట జనవరి 2 ప్రభాతవార్త*

పిఆర్సి ప్రకటిస్తూ సిపిఎస్ రద్దు చేయాలని పెండింగ్ బిల్లులు మంజూరీ చేయాలని హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయ వాలని పిఆర్టియు టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాజపేట మండల విద్యా వనరుల కేంద్రం ముందు నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల కార్యవర్గం నాయకులతో కలసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఎంఈఓ చందా రమేష్ చేతుల మీదుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు, రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు శ్రీనివాస్



రెడ్డి, ఎం. శశికుమార్, జిల్లా కార్యదర్శి పి. రాంప్రసాద్ ఉపాధ్యాయులు వీరస్వామి, ఎండి గౌస్ పాషా, శ్రీకాంత్, రజిత, మండల బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కన్నా , అరుణకుమారి, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.




## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*తుర్కపల్లి, జనవరి 2 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శత్రు నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వపి ాంచారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ రైతులకు, పేద ప్రజలకు నూతన సంవత్సర కనుకగా పీఎం కిసాన్ సామ్మన్ నిధీ(మోడీ పైసలు) సంవత్సరనికి 6,000 రూపాయల నుండి 10,000రూపాయలకు పెంచుతూ, ఇండ్లు లేని పేద ప్రజలకు రెండు కోట్ల ఇండ్లను,రైతులకు సప్సిడి కింద ఎరువులను డీఎపి పై ఇస్తామని చెప్పడం హర్షిస్తూ పాలాభిషేకం నిర్వహించినట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బానోత్ నరేందర్ నాయక్ ,జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు ,గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, సీనియర్ నాయకులు చిన్నచిన్నయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు భాస్కర్ ,ఓబీసీ మోర్చ అధ్యక్షులు చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్,గిరిజన మోర్చా అధ్యక్షులు వాంకుడోత్ రామ్ నాయక్ ,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, నాయకులు నరసింహులు ,చాంద్ పాషా, మధు, నరసింహులు, జంగయ్య ,నాగరాజు, భాస్కర్, ప్రకాష్ యాదవ్, శోభన్ బాబు, మల్లయ్య, జిల్లా, మండల నాయకులు ,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

*రాజపేట, జనవరి 2 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గురువారం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కానుగంటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడతూ కిసాన్ మోర్చా డబ్బులు రూ.6000 నుండి రూ. 10000 కు పెంచగా ఈ విషయ0 పై కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు తెలియజేయాల్సిందేనని కోరుతూ అదేవిధంగా పేదలకు రెండు కోట్ల ఇల్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని కూడా ప్రతి కార్యకర్త ప్రతి బూతు స్థాయిలో ఇంటింటికి వెళ్లి మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీను నాయక్, కయితీ బాల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, బింగి శ్రీనివాస్, మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జ రామచంద్రం, బురుగు శేఖర్ రెడ్డి, జెన్న సిద్ధులు, లక్ష్మణ్, ఉపేందర్, ఐరేని శ్రీధర్, శంకర్, మార్కశివ మహిళ మోర్చా అధ్యక్షరాలు బూరుగు మోనిక బూర్గు రాణి కాకర్ల నవీన్ సిల్వర్ ఆంజనేయులు బూరెలు శ్రీనివాస్ గొర్రె అంజయ్య బండి సిద్ధులు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డిని కలిసిన వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు

*రాజాపేట జనవరి 2 ప్రభాతవార్త*

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం రోడ్ల భవనల శాఖ మంత్రి కోమట ిరెడ్డి వెంకటరెడ్డి ని, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య లను మర్యాదపూర్వకంగా



కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూది వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) తదితరులున్నారు.

# సివిల్ సప్లై గోదాం కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 2, (ప్రభాతవార్త :

సివిల్ సప్లై లో గోదాముల లో ఎగుమతి దిగుమతి చేసే కార్మికుల వేతనాలు పెంచాలని ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని సివిల్ సప్లై గోదాం కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందున సివిల్ సప్లై గోదాములో పనిచేస్తున్న కార్మికుల వేతనాల నూతన రేట్లు అమలు చేసి కూలి రేట్లు పెంచాలని కోరారు. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతులు దిగుమతులు సంబంధించిన నూతన రేట్లు ఒప్పందం



అమలు చేయాలని ఒక జీవో విడుదల చేయాలి సివిల్ సప్లమ్ జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ల డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి నాయకులు రామరాజు, సలికంటి జానయ్య, హమాలి మేస్త్రి లక్ష్మయ్య,వెంకన్న ఎల్లయ్య, నరసింహారావు, వెంకన్న ఇతర హమాలీలు పాల్గొన్నారు పాల్గొన్నారు

# విద్యార్థులకు పుష్పగుచ్ఛాలిచ్చి వినూత్నంగా కళాశాలకు ఆహ్వానం



నేరేడుచర్ల జనవరి 2 ప్రభాతవార్త.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడం కోసం ఇంటర్ విద్య ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు , తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛాలిచ్చి కళాశాలకు క్రమం తప్పకుండా రావాలనిఆహ్వానించారు. దీర్ఘకాలికంగా గైరాజరవుతున్న విద్యార్థులు. అప్పు డప్పుడు గైర్హాజరు అవుతున్న విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది . ఇలాంటి విద్యార్థుల కోసం అధ్యాపకులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వారిని కళాశాల రప్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడంపై జరిగింది. దీంతో నేరేడుచర్ల కళాశాల అధ్యాపకులు గరిడేపల్లి,పొనుగోడు అబ్బిరెడ్డిగూడెం తదితర గ్రామాలను సందర్శించి విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి కళాశాలకు ప్రతిరోజు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా సీనియర్ ఆధ్యాపకులు మద్దిమడుగు సైదులు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి కృషి చేయాల్సిందిగా కోరారు. ప్రతిరోజు విద్యార్థులు కళాశాలకు వస్తే విద్య పై మంచి పట్టు సాధించి ఉత్తమ ఫలితాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కర్నాటి శ్రీనివాస్, ఎం.ప్రసాద్,ఎన్ నరసింహ చారి,కే.అపర్ణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా అష్టోత్తర శత కలశాభిషేకం

మేళ్లచెరువు జనవరి 2 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారి జన్మ నక్షత్రమైన శ్రవణం నక్ష త్రం సందర్భంగా 108 కలశములతో అష్టోత్తర శత కలశాభిషేకం, 18వ రోజు తిరుప్పావై పాశుర పఠనము, పారాయణములు, అమ్మవార్లకు అష్టోత్తర శత నామ కుంకుమార్చనలు, దైవ నామస్మరణ భజనలు, పంచామృత అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణీ సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగ ర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్య నిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి,నాగెళ్ల శంభిరెడ్డి,ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచార్యులు,తరుణ్‌దత్,సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన



కృష్ణమాచార్యులు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు,తిరునగరు వెంకట కేశవాచా ర్యులు, శ్రీనివాసాచార్యులు,లక్ష్మీనర్సింహాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంకీర్ణ రాజకీయాల్లో ఏబి.బర్ధన్ చురుకైన పాత్ర పోషించారు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 2 ప్రభాతవార్త

భారతదేశంలో సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాల విషయంలో నాడు సిపిఐ జాతీయ నాయకుడిగా ఉన్న దివంగత కామ్రేడ్ ఏబి.బర్ధన్ చురుకైన పాత్రను పోషించి లౌకికవాద ప్రజాస్వామ్య విధానాలను అమలు చేయించారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏబి.బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గన్న చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ నాటి రాజకీయాల్లో ఆరితేరిన రాజకీయ నేతగా, కురువృద్ధుడిగా ఉన్న బర్ధన్ బెంగాల్‌లో జన్మించి 15వ ఏటనే వామపక్ష కమ్యూ నిస్ట్ భావజాలంతో విద్యార్థి, కార్మిక నాయకుడిగా దేశ వ్యాప్త ఉద్యమాలు చేశా న్నారు. ప్రజా, కార్మిక ఉద్యమాలు చేస్తూ 20 సార్లు అరెస్ట్ కావ డంతోపాటు 4 సం వత్సరాలకు పైగా జైలు జీవితం గడిపిన ఆదర్శ కమ్యూనిస్ట్ నాయకుడన్నారు. సిపిఐ పార్టీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా, కార్యదర్శిగా పనిచేసి లౌకిక ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతకు కృషి చేసి దేశాన్ని ఆదర్శవంతమైన వైపుకు మలుపు తిప్పిన వ్యక్తి బర్ధన్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లీశ్వరి,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,నాయకులు జడ శ్రీనివాస్,యల్లావుల రమేష్,జక్కుల శ్రీను,జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# మహా శివరాత్రి మేళ్లచెరువు జాతర ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆలయ బాధ్యులు

మేళ్లచెరువు జనవరి 2 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవములు, బ్రహ్మోత్సవములు, 5 రోజుల తిరునాళ్ల జాతరలో పాల్గొనే లక్షలాది మంది భక్తుల సౌకర్యాల గురించి, ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖలతో సమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు ఆలయ బాధ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్‌ను దేవుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల గురించి, భక్తుల సౌకర్యాల గురించి త్వరలో అన్ని శాఖల సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,కూన్‌రెడ్డి కొండారెడ్డి ఆలయం తరపున జిల్లా కలెక్టర్‌ను కలిశారు.

# రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 2 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పేద మహిళకు రక్తం అవసరమై ఉండగా పట్టణంలోని జన చైతన్య ట్రస్ట్ సభ్యులు పొరా సాయి, రవీందర్, పిల్లి శివశంకర్‌లను సంప్రదించి రక్తం కావాలని కోరగా గురువారం ట్రస్ట్ ద్వారా కంటి వైద్యనిపుణులు ధన్‌రాజ్‌ను సంప్రదించి ఆయన ద్వారా బాధిత మహిళకు కోదాడలోని తిరుమల బ్లడ్ బ్యాంక్‌లో ఓ పాజిటివ్ రక్తాన్ని ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జన చైతన్య ట్రస్ట్ సభ్యులు పొరా సాయి, రవీందర్, పిల్లి శివశంకర్‌లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంతోపాటు వివిధ ప్రాంతాల్లో శస్త్రచికిత్స, రోడ్డు ప్రమాదాల పేద బాధితులకు ఉచితంగా ట్రస్ట్ ద్వారా రక్తాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు రక్తదానం చేసిన ధన్‌రాజ్ గతంలో ఆరుసార్లు రక్తదానం చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వారు కోరారు.

# వెన్న గోపాలుడిగా వేణుగోపాలస్వామికి పూజలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతా రామ చంద్రస్వామి ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. గురువారం వేణుగోపాలస్వామిని వెన్న గోపాలుడిగా 11 కేజీల వెన్నతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిని వెన్న దొంగగా కీర్తించిన విషయాలను అర్చకులు భక్తులకు వివరించడం జరిగింది. అలాగే దేవాలయంలో విష్ణు సహస్రనామార్చన, గోదాష్టోత్తరము, రామానుజ స్తోత్రం, తిరు ప్పావై సేవాకాలం, మంగళశాసనం, పల్లకీ సేవ వంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పములు, భక్తులకు తీర్థప్రసాదాల వినియో గం జరిగింది. మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, మాజీ సర్పంచ్ కోటా సూర్యప్రకాశరావు,కామిశెట్టి నందయ్య,గుండా రమేష్,కంచర్ల అరవిందరెడ్డి,పొనుగుపాటి అశోక్,వంకాయల పద్మావతి,భారతమ్మ,పిచ్చమ్మ,ఆలయ స్థానాచార్యులు మోహన్, ఎం.వి.ఎన్.చార్యులు ,జగన్నాధాచార్యులు,దామోదరా చార్యులు,ఎన్.మురళీకృష్ణమాచార్యులు,భాస్కరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీలకు ఒప్పంద కూలీ రేట్లను వెంటనే అమలు చేయాలి

చౌటుప్పల్, జనవరి 2 (ప్రభాతవార్త)

కెతెలంగాణ సివిల్ సప్లై శాఖలో హమాలీ కార్మికులకు గత ఏడాది ఒప్పందం ప్రకారంగా పెంచిన రేట్ల జిఒను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గల సివిల్ సప్లై గోదాం ముందు సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. నిరవదిన సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జిఒను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జిఒను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి




శంకర్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాపగల్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కె.సైదులు, ఆరుట్ల నరేష్, ఇరిగి సంజీవ, కొరగోని ఈశ్వర్, బోదుల లింగస్వామి, కెమల్లయ్య, కొరగోని శ్రీకాంత్, పాపగల్ల లింగస్వామి, కె.నర్సింహా, కాసోజు వెంకటయ్య, స్వామి, ఎ.బాబు, శంకరయ్య తదితరులున్నారు.




# ఇరుముడితో శబరిమల యాత్రకు వెళ్తున్న భక్తులు

చౌటుప్పల్, జనవరి 2 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన సన్నిదానంలో గత 41 రోజులుగా ప్రత్యేక దీక్షలు చేసిన అనంతరం గురువారం గురుస్వాములతో ఇరుముడి కట్టుకుని శబరియాత్రకు వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక వాహనంలో అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టుకుని శబరీ యాత్రకు వెళ్లారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్ భక్తులను ఘనంగా సత్కరించి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహాగౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులున్నారు.

## బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 2 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చాంబర్స్‌లో 2025 నూతన సం.ర క్యాలెండర్, డైరీలను గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత తాడూరి పరమేష్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులున్నారు.

# టిఎస్ యుటిఎఫ్ నూతన డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

మోతె,జనవరి2,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) నూతన డైరీ, క్యాలెండర్‌లను జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మామిళ్లగూడెం ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి.నిర్మల ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ నిరంతరంగా ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం,ఉపాధ్యాయ సంక్షేమ కోసం పని చేస్తుందని,కావున ఉపాధ్యాయులు టిఎస్ యుటిఎఫ్‌లో సభ్యులుగా చేరాలన్నారు.జిల్లా కార్యదర్శి లాలు మాట్లాడుతూ నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గాల నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీలో ఉన్నారని, నీతి నిజాయితీ,నిబద్ధత ప్రభుత్వ విద్యరంగంపై మంచి అవగాహన ఉన్న వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకుని విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ.శ్రీనయ్య,ప్రధాన కార్యదర్శి డి.నరేందర్,జి.వెంకట్, నరసి౦హారావు,ఎ.




వెంకట్రా రెడ్డి,ఎం .యాదయ్య,బి .చాంప్లా,టి.సంధ్యారాణి,పి.నళిని, ఎం.రేణుక,డి.శ్రీకాంత్‌రెడ్డి,సిహెచ్ కవిత,ఎన్.లక్ష్మినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గేలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

చౌటుప్పల్, జనవరి 2 (ప్రభాతవార్త)



రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీల ప్రతినిధులు పాటుపడాలని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. మున్సిపాలిటీలోని 30,31,34వ బూత్ కమిటీల ఎన్నికలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 30వ బూత్ కమిటీ అధ్యక్షునిగా గోశిక ధనుంజయ్య, 31వ బూత్ కమిటీ అధ్యక్షునిగా చింతకింది సంపత్, 34వ బూత్ కమిటీ అధ్యక్షునిగా గోశిక బావనారుషులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గోశిక మురళి, భాస్కర్, నోముల రఘునాథ్, బడుగు కృష్ణ, జెల్లా నారాయణ, గోశిక నరహరి, కర్నాటి మోహన్, బడుగు ప్రభాకర్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మోతె,జనవరి2,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని కరక్కాయల గూడెం,అన్నారిగూడెం గ్రామాలలో 8లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం నరసింహాపురం గ్రామంలో పశువుల షెడ్డుకుశంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల లారీ పట్టివేత

చౌటుప్పల్, జనవరి 2 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి క్రాస్ రోడ్డులో గురువారం తెల్లవారు జామున వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా టిజి12 టి 0042 కంటెనర్ లారీలో అక్రమంగా 10 ఎద్దులు, 76 ఆవులను తీసుకుని హైద్రాబాద్‌కు తరలిస్తుండగా పట్టుబడినట్లు సిఐ మన్మధకుమార్ తెలిపారు. మోబైల్ పెట్రోలింగ్ వాహణ సిబ్బంది పి.నాగరాజు, హోంగార్డు మధుసూదన్‌రెడ్డిలతో కలిసి సిఐ మన్మధకుమార్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేశారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన శాంత హైద్రాబాద్‌లోని నబావత్ విజయ్‌కుమార్‌కు అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తున్నాడు. తాళ్లతో కట్టివేయడంతో మూడు పశువులు మృతి చెందినట్లు తెలిపారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఐలయ్య యాదవ్

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 2 (ప్రభాతవార్త)

నూతన సంవత్సరం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సం.ర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరంటోతు శ్రీరామ్, నెట్లు శ్రీకాంత్ తదితరులున్నారు.



## రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

(ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రోడ్లపై జరిగే ప్రమాదాల భద్రతపై వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రజలు అవగాహన పెంచుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తి పక్కన ఉన్న వ్యక్తి సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి అని అన్నారు.వేగ పరిమితులను ఉన్న ప్రాంతాలలో రోడ్ల పై నిబంధనలు ఎల్లప్పుడూ పాటించాలని కారును నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలిపి ఉంచాలని తెలిపారు.కారు లైట్ ను ఎక్కువ కాంతివంతంగా రాకుండా ఉంచుకోవాలన్నారు. యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి ఎల్లప్పుడూ సిగ్నల్ ఇస్తూ, నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు.క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు ఎస్ జయప్రకాష్, ఏ ఆదిత్య, కే శ్రీనివాసులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## 3వ్వాట్సాప్ గ్రూప్ సహకారంతో ఆర్థిక సాయం అందచేత

ఆత్మకూరు (ఎం) జనవరి 2 (ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త,లారీ డ్రైవర్ గట్టు.అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక కాలును కోల్పోయాడు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి చెందిన యాస గోవర్ధన్ రెడ్డి ఖిఖి మన ఆత్మకూరు వాట్సప్ గ్రూపుఖిఖి లో కోరాడు. దీనికి స్పందించిన దాతలు తోచిన సహకారాన్ని అందించారు. దాతల సహకారంతో సేకరించగా వచ్చిన నగదు రూ.68 వేలు రూపాయలను బాధితుడు అశోక్ ను గ్రామ పెద్దలు పరామర్శించి గురువారం ఆయన కుటుంబానికి నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాస లక్ష్మారెడ్డి,బీను.చందర్ గౌడ్, జన్నాయికోడే నగేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస.ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,మాజీ ఎంపిటిసి యాస కవిత, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న,శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కోరే మల్లేశం, రామలింగేశ్వర కళా నాట్య మండలి అధ్యక్షుడు పైళ్ళ దామోదర్ రెడ్డి, మల్లేశం, రంగ శ్రీను, గట్టు శంకర్, గర్దాస్ బాలయ్య,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కూలీలకు 12000 అమలును వెంటనే అమలు చేయాలి.

మోత్కూర్ జనవరి 2 (ప్రభాతవార్త

భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొంపెల్లి గంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు రూ. 12000/ లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తీరా అమలు చేయడానికి ఉపాధిహామీ పనిదినాలు కొలమానంగా తీసుకోవడం సరికాదని అన్నారు. ఉపాధిహామీలో కనీస వేతనం లేక, సకాలంలో డబ్బులు రాక, పనులు కల్పించక పోవడం, పని ప్రదేశాలలో సౌకర్యాలు లేని కారణంగా, భూమిలేని పేదలు ఇతర పనులకు వెళ్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు భూమిలేని పేదలకు, వ్యవసాయ కూలీలకు రూ.12000 లు ఇస్తామని చెప్పితే, ప్రజలు నమ్మి, ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపించారని గుర్తు చేసారు. ఉపాధిహామీకి సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలకు రూ.12000 లు ఇవ్వాలని, లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చెయ్యాలని కోరారు. కుంటి సాకులతో లబ్దిదారులను కుదించే చర్యలు చేపట్టవద్దని అన్నారు. మున్సిపాల్టీలలో చేర్చిన గ్రామాలు, పట్టణాలలో, పనులు లేక ప్రజలు ఉపాధి కోల్పోయారని, వారిని కూడ వ్యవసాయ కూలీలుగా గుర్తించి అర్హులైన వారందరికి న్యాయం చెయ్యాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూమిలేని పేదలకు, వ్యవసాయ కూలీలకు రూ.12000 ల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారుఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, పాల్గొన్నారు




## పెంచిన హమాలి కూలి రేట్ల జీవో హామీ లు అమలు చేయాలి.

మోత్కూర్ జనవరి 2 (ప్రభాతవార్త.

పెంచిన హమాలీ కూలీరెట్ల జీవోను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీలు ఎగుమతి దిగుమతి పనుల నిలిపివేసి పెంచిన కూలీరేట్లను వెంటనే అమలు చేయాలని రెండో రోజు చేపట్టిన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎండి ఇమ్రాన్ మాట్లాడారు 2024 సంవత్సరం నుండి హమాలీలకు పెంచిన కూలీరేట్లను అమలు చేయాల్సి ఉండగా మూడు నెలలు కావస్తున్న అమలు చేయకపోవడం శోచనీయమని ఇది లేని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సిన అవసరం వచ్చిందని అన్నారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి పుల్లూరం మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య, ఏఐటీయూసీ నాయకులు గొలుసుల యాదగిరి, సివిల్ సప్లయి హమాలి యూనియన్ మోత్కూర్ పాయింట్ అధ్యక్షులు పురుగుల రవి, హమాలీ యూనియన్ సీనియర్ నాయకులు పురుగుల మారయ్య, జీడయ్య, పరశురాములు, వెంకటయ్య, రమేష్, మల్లయ్య, శ్రీను, రాము, యాదగిరి, మహేష్, మచ్చగిరి, కృష్ణ, సోమయ్య, అనిల్, స్వీపర్ లక్ష్మి పాల్గొన్నారు.




## కొనసాగుతున్న ఊరూరా కిడ్స్ కింగ్ డమ్ ఆరోగ్య సమ్మేళనాలు

బీబీనగర్ జనవరి 02 (ప్రభాతవా ర్త

మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఈనెల 27 నుండి ప్రారంభమైన ఊరూర ఆరోగ్య సమ్మేళనాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. అందులో భాగంగా గురువారం మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో ఆరోగ్య సమ్మేళనాలను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ సంబంధించిన వాటితోపాటు ప్రజల ఆరోగ్యాలను మెరుగు కొరకు రూపొందించి ప్రదర్శించిన ప్రదర్శనలను పెద్ద ఎత్తున ప్రజలు తిలకించారు. కరోనా వంటి గడ్డు కాలాన్ని ఎదుర్కొని నిలిచిన జనం భవిష్యత్తులో అలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోకుండా ముందస్తు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. గ్రామాలలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ఊరూర ఆరోగ్య ప్రదర్శనలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పట్ల చైతన్యపరిచేందుకే ఊరూర ఆరోగ్య సమ్మేళనాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా ద్వారా ప్రజలు ఆరోగ్య విషయంలో ఎన్నో నేర్చుకున్నారని, భవిష్యత్తులో ఎలాంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కొనే విధంగా చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె రాజేందర్, పూర్వ విద్యార్థులు బంజారీ మహేష్, దోసపాటి మహేష్ కర్షక నవీన్ కుమార్, జిల్లాపల్లి మధు, ఉపాధ్యాయులు సునీల్ సుధాకర్, బాబు ఖాన్, మోహన్ దాస్, అరవింద్, శేఖర్ రెడ్డి షర్మిల, స్వాతి, కిషోర్, అపర్ణ,సిరి, జోత్స్న, ముంతాజ్, సరిత, స్వప్న, రమ్య, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాసిం కు శుభాకాంక్షలు తెలిపిన జక్కినగేష్

బీబీనగర్ జనవరి 02 (ప్రభాతవార్త

ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాసిం పుట్టినరోజు సందర్భంగా ఓయూ విద్యార్థులు జక్కినగేష్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి అంబేద్కర్ చిత్రపటాని బహుకరించారు. ఆయనతోపాటు ఓయూ విద్యార్థులు కరుణాకర్, వెంకట్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు లో ముగ్గులు పతంగి పోటీలు నిర్వహణ.

మోత్కూర్ జనవరి 2 (ప్రభాతవార్త.

.నాకు చదువు రాదు కాబట్టి నేను చాలా బాధ పడుతున్నానని, ఈ కాలం పిల్లల ప్రతి ఒక్కరు కూడా చదువుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి మంచి విద్యను అభ్యసించాలని యూట్యూబర్ హేమలత విద్యార్థులకు



ఉద్బోధించారు.స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పాలడుగులో నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీ మరియు పతంగిల పోటీలకు జడ్జిగా వ్యవహరించి విజేతలకు బహుమతులను అందించారు.పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన లిరీబీ, గిరీబీ ఇంగ్లీష్ మీడియంలో, గ్రామంలోని ఐదు సంవత్సరాలలోపు విద్యార్థులందరినీ చేర్పించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి ఉపాధ్యాయులు వెంకటగిరి, విజయ, ప్రశాంతి, రాములు, రశ్మిత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శివరాం మృతి కి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, జనవరి 2 (ప్రభాతవార్త

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న



నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శివరాం మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులు వారు ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్ బాలగోని నరసింహా ఎండి ఆమీర్ జిల్లా నాయకులు పార్టీ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ఆవుల శ్రీధర్ బొడ్డు అలయ్య నోముల లింగస్వామి కొండగడప చింటూ తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖలో విలీనం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల ర్యాలీ

### అంబేద్కర్ విగ్రహానికి వినతి

భువనగిరి రూరల్ జనవరి 2 (ప్రభాతవార్త :

విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె 24వ రోజుకు చేరుకున్న సందర్భంగా తమ ఉద్యోగాలని విద్యాశాఖలో విలీనం చేయాలని, డిమాండ్ చేశారు. గురువారం పట్టణ పరిధిలోని ప్రభుత్వ కళాశాల ఆవరణ నుండి ఏరియా ఆసుపత్రి, అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.అంబేద్కర్ చౌరస్తా వద్ద సమగ్ర ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీని కొనసాగిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేస్తూ దీక్షా శిబిరానికి చేరుకొని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో మీకు రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు మంగ పాండరి, దుర్గ, రమేశ్,వెంకటేశం సమగ్ర శిక్ష ఉద్యోగులు, స్వీపర్లు పాల్గొన్నారు .



# గణనీయంగా పడిపోయిన మద్యం అమ్మకాలు

## భారీగా ఆదాయాన్ని కోల్పోయిన ఎక్సైజ్ శాఖ

## అబ్కారి శాఖ కు కలిసి రాని డిసెంబర్ 31

*భువనగిరి, జనవరి 2 ప్రభాతవార్త*

భీవ రేజ్ కార్పొరేషన్ భోగారం కంపెనీ పరిధిలో 8 ఎక్సైజ్ సర్కిల్ పోలీస్ స్టేషన్లుకొనసాగుతున్నాయి.వాటి పరిధిలో 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో 1,99,252 కేసుల మద్యం అమ్మకాలు అమ్మితే అదే 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో 1,67,820 కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.అదే 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో 2,28,418 కేసుల బీర్లు అమ్మకాలు జరిగితే 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో 2,12,213 కేసులు మాత్రమే బీర్ల అమ్మకాలు జరిగినట్లు అధికారుల గ ణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో 1,13,109 కేసుల మద్యం అమ్మకాలు జరిపితే అదే 2024 డిసెంబర్ నెలలో కేవలం 94,086 కేసుల మధ్య అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి.2023 డిసెంబర్ 31 లోపు యాదాద్రి జిల్లాలో 1,40,132 కేసుల బీర్ల అమ్మకాలు జరిగితే అదే 2024 డిసెంబర్ నెలలో కేవలం 1,23,852 కేసుల బీర్ల అమ్మకాలు జరిపినట్లు ఎక్సైజ్ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా బేవరేజ్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 డిసెంబర్ నెలలో 82వేల382 కేసుల మద్యం అమ్మకాలు జరిగితే అదే 2024 డిసెంబర్ నెలలో మాత్రం కేవలం 71,489 కేసులు మాత్రమే అమ్మకాలు జరిపారు. అలాగే 2023 డిసెంబర్ నెలలో 82,652 కేసుల బీర్ల అమ్మకాలు జరిపితే అదే 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో 84702 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. అదే మల్కాజ్గిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 డిసెంబర్ నెలలో 281కేసుల మద్యం అమ్మకాలు జరిపితే అదే 2024 డిసెంబర్ నెలలో మాత్రం కేవలం 189 కేసుల మధ్య అమ్మకాలే జరిపారు.అలాగే 2023 డిసెంబర్ నెలలో 692 కేసుల బీర్ల అమ్మకాలు జరిపితే అదే 2024 డిసెంబర్ నెలలో కేవలం 290 క బీ ర్ల అమ్మకాలు జరిపారు.అదే ఉప్పల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 డిసెంబర్ నెలలో 3194 కేసుల మద్యం అమ్మకాలు జరిపితే అదే 2024 డిసెంబర్ నెలలో కేవలం 2058 కేసుల మద్యం అమ్మకాలు జరిపారు. అదే 2023 డిసెంబర్ నెలలో 4598 కేసుల బీర్ల అమ్మకాలు జరిపితే 2024 డిసెంబర్ నెలలో కేవలం 33 69 కేసుల అమ్మకాలు జరిగాయి. శంషాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 285 కేసుల మద్యం అమ్మకాలు జరిగితే అదే డిసెంబర్ నెలలో మాత్రం ఎటువంటి మద్యం అమ్మకాలు జరగనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే 2023 డిసెంబర్ నెలలో 344 కేసుల బీర్ల అమ్మకాలు జరిగితే అదే 2024 డిసెంబర్ నెలలో బీర్ల అమ్మకాలు జరగనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో నాలుగు ఎక్సైజ్ సర్కిల్ ఉన్నాయి.అందులో భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 డిసెంబర్ నెలలో 38,432 కేసుల మధ్య అమ్మకాలు జరిగితే 2024 డిసెంబర్ నెలలో 31,967 కేసుల మద్యం అమ్మకాలు జరిగాయి.అదే 2023 డిసెంబర్ నెలలో 45,064 కేసుల బీర్ల అమ్మకాలు జరిగితే 2024 డిసెంబర్ నెలలో కేవలం 38,124 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 డిసెంబర్ నెలలో 29371 కేసుల మద్యం అమ్మకాలు జరిగితే 2024 డిసెంబర్ నెలలో కేవలం 23,758 కేసుల మద్యం అమ్మకాలు జరిగాయి.అదే 2023 డిసెంబర్ నెలలో 35010 కేసుల బీర్ల అమ్మకాలు జరిగితే 2024 డిసెంబర్ నెలలో 33512 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. అదే రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 డిసెంబర్ నెలలో 25,055 కేసుల మద్యం అమ్మకాలు జరిగితే అదే 2024 డిసెంబర్ నెలలో 21 వేల 485 కేసులు మద్యం అమ్మకాలు జరిగాయి. అదే 2023 డిసెంబర్ నెలలో 33,450 కేసుల బీర్ల అమ్మకాలు జరిగితే అదే 2024 డిసెంబర్ నెలలో కేవలం 30,019 కేసుల బీర్లు అమ్మకాలు జరిగాయి. మోత్కూర్ ఎక్సైజ్ సర్కిల్ 2023 డిసెంబర్ నెలలో 20251 కేసుల మద్యం అమ్మకాలు జరిగితే అదే 2024 డిసెంబర్ నెలలో కేవలం 16,876 కేసుల మద్యం అమ్మకాలు జరిగాయి.అదే 2023 డిసెంబర్ నెలలో 26,608 కేసుల బీర్ల అమ్మకాలు జరిగితే 2024 డిసెంబర్ నెలలో కేవలం 22197 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. బేవరేజ్ కార్పొరేషన్ పరిధిలో 1,67,820 కేసుల మద్యం అమ్మకాలు,2,12,213 కేసుల బీర్ల అమ్మకాలు జరపగా ప్రభుత్వానికి 169.22 కోట్ల ఆదాయం సమకూరినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి.కేవలం డిసెంబర్ 31,2024 రోజున 14,113 కేసుల మద్యం అమ్మకాలు,9702 కేసుల బీర్ల అమ్మకాలతో ఎక్సైజ్ శాఖకు కేవలం 14.88 కోట్ల ఆదాయం రావడం జరిగింది.వాస్తవంగా 2023 సంవత్సరం డిసెంబర్ నెలలోబేవరేజ్ కార్పొరేషన్ పరిధిలోని భోగారం



కంపెనీ పరిధిలో 198.86 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు రాగా, అదే 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో 169.22 కోట్ల ఆదాయం సమకూరింది.అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో 111. 17 కోట్ల ఆదాయం ఎక్సైజ్ ఎక్సైజ్ శాఖకు రాగా 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో కేవలం 93.28 కోట్ల ఆదాయం రావడం జరిగింది ఏది ఏమైనా 2023 డిసెంబర్ నెలలో వచ్చిన ఆదాయానికి 2023 డిసెంబర్ నెలనాటికి ఎక్సైజ్ శాఖ ఆదాయం భారీగా కోల్పోయింది.

## నిర్దేశించిన లక్ష్యయాలను సాధించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిల్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా అధికారులు వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ అభివృద్ధిని వేగవంతంగా జరిగేందుకు అధికారులు తోడ్పడాలని ,ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ , జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వీవీ అప్పారావు, సి పి ఓ ఎల్ కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటచలం ,ఆర్డీవో వేణుమాధవ్, హుజూర్నగర్ శ్రీనివాసు ,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, పి ఆర్ ఈఈ వెంకటయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి బి లత, టీఎన్జీవో అధ్యక్షులు జానీ మియా, సెక్రెటరీ దున్న శ్యామ్, ప్రజాప్రతినిధులు, మేళ్లచెరువు శివాలయం కమిటీ సభ్యులు, కలెక్టరేట్లోని అన్ని కార్యాలయాల సిబ్బంది కలిసి కలెక్టర్కు శుభాకాంక్షలు తెలిపారు



## టెట్ పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 2*

గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్ లో ఉన్న ఎస్పిఆర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆన్లైన్ టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షకు కేటాయించిన అభ్యర్థులు, హాజరైన అభ్యర్థులు, గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెట్ పరీక్ష నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలలో పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు 2 విడతల్లో ఆన్లైన్ ద్వారా టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం నిర్వహించిన పరీక్షను ఆమె తనకి చేశారు. కాగా ఈ కేంద్రానికి 180 మంది అభ్యర్థులను కేటాయించగా, గురువారం నాటి ఉదయం పరీక్షకు 118 మంది హాజరైనట్లు నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు వివరించారు .మొదటి రోజు జిల్లాలో నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు . జిల్లా కలెక్టర్ వెంట డీఈఓ బిక్షపతి, తదితరులు ఉన్నారు.



## మాజీ మంత్రి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన రామ్ కుమార్

*బీబీనగర్ జనవరి 02 ప్రభాతవార్త*



నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదారం రామ్ కుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు

*బీబీనగర్ జనవరి 2 ప్రభాతవా ర్త*

నూతన సంవత్సరం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కాంగ్రెసు పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డ బాలకృష్ణ గౌడ్, భువనగిరి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం వాసుదేవ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సోమ శివ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలను నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364